# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | గురువారం, 11 - ఏప్రిల్ - 2024| సంపుటి : 16| సంచిక : 276| పేజీలు 08 | వెల : 6/-





## కంటోన్మెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి నివేదిత

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కంటోన్మెంట్ శాసనసభ ఉపఎన్నికకు బిఆర్ఎస్ అభ్యర్థిగా నివేదిత పేరును పార్టీ అధినేత కె.చంద్రశేఖర్‌రావు ఖరారు చేశారు. లాస్య నందిత సోదరి నివేదితను బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపిక చేస్తూ గు లాబీ బాస్ నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ముఖ్యనేతలు, స్థా నిక నాయకులతో చర్చి ంచిన అనంతరం లాస్య నందిత పే రును అధికారికంగా ప్రకటించారు. 2023 అసెంబ్లీ ఎన్ని కల్లో కంటోన్మెంట్ నుంచి ఎంఎల్ఏగా ఎన్నికైన లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఉపఎన్నిక అనివార్యమైంది. లోక్‌సభ ఎన్నికలతో పాటే కంటోన్మెంట్ ఉపఎన్నిక కూడా జరగనుంది.

## కాల్షియం కార్బైడ్

# పండ్లు ప్రాణాంతకాలు




3లో..

## మెదక్ ఎంపీ సీట్‌పై

# కన్నేసిన ప్రధాన పార్టీలు

- గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న పార్టీ నేతలు
- పెరిగిన యువత ఓటర్ల సంఖ్య
- అత్యధిక మెజారిటీ స్థానంలో మహిళా ఓటర్లు




4లో..

# త్వరలో ఇందిరమ్మ కమిటీలు..



- ఉమ్మడి నల్లగొండకు ప్రియాంక గాంధీ
- వచ్చే నెలలో మిర్యాలగూడ, చౌటుప్పల్‌లో సభలు
- ఈ నెల 21న చామల నామినేషన్ దాఖలు
- భువనగిరి ప్రచార వ్యూహంపై సీఎం రేవంత్‌రెడ్డి దిశా నిర్దేశం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

వచ్చే నెల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు ఏఐసీసీ అగ్రనేత ప్రియాంకగాంధీ రానున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. ఆ సందర్భంగా ఒకే రోజు మిర్యాలగూడ, చౌటుప్పల్ పట్టణాల్లో బహిరంగ సభలు నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. అందుక నుగుణంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని నేతలను ఆదేశించారు. భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ఈనెల 21న నామినేషన్ దాఖలు చేస్తారని తెలిపారు. ఆ కార్యక్రమా నికి తాను కూడా వస్తాననీ, తనతోపాటు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి హాజరవుతారని వివరించారు. భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలోని జనగామకు కాంగ్రెస్ ఎమ్మెల్యే లేరనీ, అయినా ఎవరూ అధైర్యపడొద్దనీ, అక్కడి నుంచి కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి నివాసంలో భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం నేతలతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశమ య్యారు. ఈ సందర్భంగా ప్రచార వ్యూహంపై దిశా నిర్దేశం చేశారు. భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ ప్రచార బాధ్యతలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి అప్పగిస్తున్నట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. గెలుపు కోసం ప్రతి ఒక్కరూ శక్తి వంచన లేకుండా పని చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ఆరు గ్యారంటీలను ప్రతి గడపకూ తీసుకెళ్లి ప్రచారం చేయాలని కోరారు. భువనగిరి కోమటిరెడ్డి బ్రదర్స్ కంచుకోట అని గుర్తు చేశారు. ఈ టిక్కెట్‌ను కోమటిరెడ్డి కుటుంబం ఆశించిందనీ, కానీ అధినాయకత్వం ఎవరికి ఇచ్చినా గెలుపు కోసం కృషి చేస్తామని ఆ కుటుంబ సభ్యులు హామీ ఇచ్చారని తెలిపారు. జనగామ కో ఆర్డినేషన్ బాధ్యతను డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి చూసుకుంటారని చెప్పారు. పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో రాష్ట్రంలో రాహుల్‌గాంధీ పర్యటనలు కూడా ఉ ంటాయని చెప్పారు. సమావేశంలో భువనగిరి ఎంపీ నియోజకవర్గ ఇన్‌చార్జి రాజగోపాల్‌రెడ్డి, అభ్యర్థి చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, మందుల సామేల్, వేముల వీరేశం, మల్‌రెడ్డి రంగారెడ్డి, బీర్ల ఐలయ్యతోపాటు ముఖ్యనాయకులు పాల్గొన్నారు.


### త్వరలో ఇందిరమ్మ కమిటీలు.. ప్రతి సభ్యుడికి రూ 6 వేల వేతనం

కాంగ్రెస్ చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చే విధంగా ఇందిరమ్మ కమిటీలు పని చేస్తాయని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడిం చారు. త్వరలో ఆ కమిటీలను నియమిస్తామనీ, ప్రతి సభ్యుడికి రూ. 6వేల గౌరవ వేతనం ఇస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికలు ముగియగానే జూన్ మాసంలో సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీలకు ఎన్నికలు నిర్వహిస్తామన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బూత్‌లో మెజార్టీని బట్టి టిక్కెట్లు ఇస్తామన్నారు. అన్ని స్థాయిల్లో ఎన్నికలు ముగిసిన తర్వాత మిగతా నాలుగేండ్లు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారిస్తామని సీఎం వివరించారు.

మిగతా 8లో..

## రాముడి పేరుతో రాజకీయం చేసే

# బీజేపీని తరిమేద్దాం..



- పదేండ్లలో బీజేపీ ఏం చేసిందో చెప్పాలి
- రాముడి పేరుతో రాజకీయం చేసే బీజేపీని తరిమేద్దాం..
- హామీలను అమలు చేసేవరకు రాష్ట్ర ప్రభుత్వాన్ని వెంటాడి వేటాడుతాం
- కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం.. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని తన్ని, తరిమేద్దాం.. సీఎం గుంపు మేస్త్రీ అయితే ప్రధాని తాపీ మేస్త్రీ.. ఇద్దరూ కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారు' అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. అమలుకు సాధ్యంకానీ హామీలు ఇచ్చి మోసపూరితమైన విధానాలతో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. వాటిని అమలు చేసే వరకూ ప్రజల తరుపున వెంటాడి వేటాడి తరుముతామని హెచ్చరించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎం.కె.బీ.ఆర్ కన్వెన్షన్ హాల్‌లో బుధవారం జరిగిన ఉమ్మడి ఘట్కేసర్ మండల బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, కౌశిక్ రెడ్డితో కలిసి కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉగాది పచ్చడిలో ఉన్న ఆరు రుచుల మాదిరి జీవితంలో కూడా అన్నీ ఉ ంటాయని.. స్వలాభం కోసం కొంత మంది నాయకులు ఇతర పార్టీలకు వెళ్లినా బీఆర్ఎస్ పార్టీకి ఎలాంటి నష్టమూ లేదని తెలిపారు. రైతులకిచ్చిన ఒక్క హామీ కూడా కాంగ్రెస్ నెరవేర్చలేదని, మహాలక్ష్మి పథకం ఇప్పటికీ అమలు కాలేదన్నారు. రుణమాఫీకి దిక్కులేదన్నారు. ఒక ముఖ్యమంత్రిలా రేవంత్‌రెడ్డి మాట్లాడటం లేదని విమర్శించారు. ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ తమకు లేదని, రేవంత్ రెడ్డి పక్కనే కొందరు ఉన్నారని, వాళ్లే ఆయనను ఇబ్బంది పెడతారని చెప్పారు. రేవంత్ ఐదేండ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని తాను కోరుకుంటున్నాన న్నారు. ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ మంచినీళ్ల మీద పెట్టాలని సూచించారు. రైతుబంధు, దళిత బంధు, రంజాన్ తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహా అన్నీ రద్దు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ భారత్ జోడో యాత్ర అని దేశమంతా తిరుగుతుంటే.. రేవంత్ రెడ్డి ప్రధాని మోడీ తన పెద్దన్న అంటాడని.. లిక్కర్ స్కామ్ జరగలేదని రాహుల్ అంటే.. లిక్కర్ స్కామ్ జరిగిందని రేవంత్ అంటాడని ఎద్దేవా చేశారు. ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కేసుల నుంచి తప్పించుకోవడం కోసమైనా బీజేపీలో చేరతారన్నారు. ప్రజలందరూ ఆలోచించాలని, ఎవరు సంక్షేమ పథకాలు అందించారో వారికి ఓటు వేయాలని కోరారు. పదేండ్లుగా తెలంగాణకు ప్రధాని మోడీ రూపాయి ఇచ్చింది లేదు, రూపాయి కూడా రుణమాఫీ చేసింది లేదన్నారు. భద్రాచలం రాముడికి ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని చెప్పారు. బీజేపీ మతోన్మాదాన్ని అరికట్టాలని పిలుపునిచ్చారు. ఈటలకు ఓటు వేసినా హుజురాబాద్ వెళ్లిపోతాడని, అందువల్ల లోకల్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరారు. మాజీ మంత్రి మాల్లారెడ్డి మాట్లాడుతూ.. రాగిడి లక్ష్మారెడ్డికి భారీ మెజారిటీ ఖాయమని.. 20 ఏండ్లుగా ప్రజా సేవలో ఉన్న వ్యక్తి రాగిడి అన్నారు. రెండు జాతీయ పార్టీలు కలిసినా బీఆర్ఎస్‌ను ఏమీ చేయలేవని చెప్పారు. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ అంటే ఏంటో ప్రజలకు అర్థమైందన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

మిగతా 8లో..

TIMES OF VARTHA (11-04-24)F_times of varha main (13-2).qxd 4/11/2024 6:06 AM Page 2



## నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**
మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలోని ప్రజలకు త్రాగునీటికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, గ్రామాలలో నీటి ఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ సూచించారు. మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో బుధవారం త్రాగు నీటి సరఫరా పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి గ్రామపంచాయతీ నుండి నీటి సరఫరా యాక్షన్ ప్లాన్ తయారు చేసుకుని, దాని ప్రకారం నడుచుకోవాలని సూచించారు. మిషన్ భగీరథలో ఏమైనా సమస్యలు ఎదురైతే ప్రత్యామ్నాయంగా అగ్రికల్చర్ బోర్ వేల్స్ ని వాడుకోవాలని, అదేవిధంగా పైప్ లైన్ లీకేజీ లను ఎప్పటికప్పుడు సరి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బీరయ్య,ఆర్డబ్ల్యూఎస్ ఏఈఈ మనోజ్,పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఎండి జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ రూ.25వేల విరాళం అందజేత

**టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం**



భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కామ్రేడ్ ఎండి జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం తుంగతుర్తి నియోజకవర్గం జాజిరెడ్డిగూడెం మండల అర్వపల్లిలో జరిగిన తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశంలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ నామినేషన్ ఫీజు 25000/- లను అందజేస్తున్న సూర్యాపేట పట్టణ కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మిడి లక్ష్మీనారాయణ,జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జె వీరయ్య యాదవ్ సూర్యాపేట ప్రముఖ వ్యాపారులు నరేంద్రుని విద్యాసాగర్ లు సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి సమక్షంలో నగదు అందజేశారు. వీరయ్యను చెరుకుల సీతారాములు అభినందించారు. ప్రతి కార్యకర్త ముందుండి నడిపించాలని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**



భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నూతన 133వ జయంతి వేడుకలను హాజరై విజయవంతం చేయాలని ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు పాత వీరస్వామి, జిల్లా కన్వీనర్ నెరువట్ల రాయలింగు లు కోరారు.బుధవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఏప్రిల్ 14 పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానం సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించు జయంతి వేడుకలకు పట్టణంలోని అన్ని రాజకీయ పార్టీలు, కుల, ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ నాయకులు, కార్మికులు, కర్షకులు, విద్యార్థులు, అన్ని వర్గాల ప్రజలు, ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో హాజరై, జయంతి వేడుకలును విజయవంతం చేయాలని కోరారు. జయంతి వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం సైతం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ఉత్సవ కమిటీ సభ్యులు మొయ్య రాంబాబు, కనకం రవీందర్, సంగి సంతోష్, వాసాల సంపత్, తుంగపిండి ఉపేందర్, షరీఫ్, ముల్కల రాజేంద్రప్రసాద్, కిన్నెర శ్రీనివాస్, జనార్దన్ పారనంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**
మాక్లూర్ మండల గొటుముకుల గ్రామంలో బుధవారం పశువులకు పశువర్ధక ఆధ్వర్యములో, పశువైద్య డాక్టర్లు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత గాలికుంటు నివారణ టీకాలు వేశారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ, పశువులకు గాలికుంటూ వ్యాధి సోకితే, పాలఉత్పత్తి తగ్గి, రైతు నష్టపోతాడని, పశువులు ఆనారోగ్యపాలవుతాయని, కనుక పశువులకలిగిన రైతులు, తప్పక ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉచిత టీకాలు వేయించాలన్నారు. 436 పశువులకు ఈ టీకాలు వేషామని తెలిపారు. కార్యక్రమములో పశు వైద్యం డాక్టర్లు డాక్టర్ కిరణ్ దేశ్ పాండే, డాక్టర్ ఉమామ సాహెర్ వాస్,వినిత విఎల్ఓ, అహ్మద్ పాషావిఎ ,సుదీర్ గోపాల మిత్ర, జైల్ సింగ్, శ్రీను, గంగాధర్, పుష్ప, లక్ష్మి, రైతులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న
# సిపిఎంను గెలిపించండి

### సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు

**టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం**




ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేస్తూ,ప్రజలపై భారాలు మోపుతూ,దేశ సమైక్యత సమగ్రతను దెబ్బ తీస్తూ భారత రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని చూస్తున్న మతతత్వ బిజెపి ప్రభుత్వాన్ని దేశవ్యాప్తంగా చిత్తుచిత్తుగా ఓడించాలని భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. బుధవారం జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి శ్రీరామ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన సిపిఎం పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలు ఉంటే దేశము ఐక్యంగా ముందుకు పోతుందని ప్రజల మధ్యన ఐక్యత పెరుగుతుందని ఈ ఐక్యతను దెబ్బతీయడానికి మోడీ బిజెపి ప్రభుత్వం మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పోరేట్ శక్తులకు కారు చౌకగా అమ్ముతున్నారన్నారు. ప్రభుత్వ రంగం కాపాడాలంటే దేశంలో బిజెపిని ఓడించాలని తెలియజేశారు. బిజెపి అధికారం చేపట్టిన ఈ పది సంవత్సరాల కాలంలో దళితులు గిరిజనులు మహిళలు అనేక దాడులకు గురవుతున్నారని వారి పైన హత్యలు అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. బిజెపి అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాల ఫలితంగా విపరీతమైన ధరలు పెరిగి నిత్యవసర ధరలు సామాన్య ప్రజలు కొని తినే పరిస్థితిలో లేరని రోజు రోజుకు ఆకలి దారిద్రం పెరిగిపోతుందని ప్రజలలో కొనుగోలు శక్తి తగ్గిందన్నారు. దీనితో గ్రామాలలో రైతులు, వ్యవసాయ కూలీల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం అవినీతిని చట్టబద్ధత చేసిందని అవినీతి చేసిన వారు బిజెపిలో చేరితే నీతిమంతులు అవుతున్నారని ఇది ఎట్లా కరెక్ట్ అని వారు ప్రశ్నించారు.మరో పక్క ప్రశ్నించు వారిని ఎదిరించే వారిని హక్కులను అడిగే వారిని నిర్బంధాలు మోస్తూ వారి మీద తప్పుడు కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురి చేస్తూ జైల్లో పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ...కేంద్రంలోని బిజెపిని అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఒకటై ఓడించాలని దేశంలో సిపిఎంను గెలిపించాలని ప్రజలను కోరారు. భువనగిరి పార్లమెంటులో పోటీ చేస్తున్న కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ అభ్యర్థులకు ఓటు అడిగే నైతిక హక్కు విలువలు లేవని వారు ఏనాడు కూడా ప్రజల పక్షాన పోరాటాలు చేయలేదని ఆరోపించారు. ప్రధానంగా వారి ఆస్తులను కాపాడుకోవడానికి వారి దగ్గర ఉన్న డబ్బులను వెదజల్లి గెలవడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. సిపిఎం పార్టీగా అనేక ఉద్యమాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అభివృద్ధితో పాటు భువనగిరి నియోజకవర్గ అభివృద్ధి కోసం అనేక పోరాటాలు చేశామన్నారు. సాగు,తాగునీరు, విద్య, వైద్య, ఉపాధి, మూసీ జల కాలుష్యం నివారించాలని పాదయాత్రలు ధర్నాలు పికటింగులు అనేక ఉద్యమాలు కొనసాగించి ప్రజల పక్షాన నిలబడి నేటికీ ఉద్యమాలను కొనసాగిస్తున్నామని తెలియజేశారు. సిపిఎం పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ మాట్లాడుతూ ఈ నియోజకవర్గం పై సమగ్ర అవగాహనతో ఉన్నానన్నారు. అన్ని రంగాల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పార్లమెంటులో ప్రజల పక్షాన ప్రశ్నించాలంటే ప్రజల పక్షాన పోరాడే తనను గెలిపించాలని జహంగీర్ ఓటర్లకు పిలుపునిచ్చారు.ఈ విస్తృత సమావేశానికి సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అధ్యక్షతన వహించారు.ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోలిశెట్టి యాదగిరిరావు,మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు,చెరుకు ఏకలక్ష్మి, ప్రజా సంఘాల రాష్ట్ర నాయకులు కోట రమేష్,జగదీష్,పిట్టల రవి, భూపతి వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు సోమన్న,మధు,సిపిఎం మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బుర్ర శ్రీనివాస్,పులుసు సత్యం,కందాల శంకర్ రెడ్డి,శివ వెంకన్న,బొడ్డు సైదులు,వజ్జె వినయ్,శిగ రవి, వీరయ్య,నరసింహారావు త దితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించిన మోడల్ స్కూల్ పూర్వ విద్యార్థి



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**
పట్టణ ప్రభుత్వ ఆదర్శ(మోడల్)పాఠశాలలో పదో తరగతి చదువుకున్న అజ్మీరా అన్వేష్ ఇటీవల విడుదలైన స్టాఫ్ సెలక్షన్ కమిషన్(ఎస్ఎస్సి) ఫలితాలలో మంచి ర్యాంక్ సంపాదించి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సంపాదించారు.బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జయకృష్ణారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం అన్వేష్ కు అభినందనలు తెలిపారు.ఈసందర్భంగా ప్రిన్సిపల్ జయకృష్ణా రెడ్డి మాట్లాడుతూ, ఏప్రిల్ 5న విడుదలైన ఎస్ఎస్సి ఫలితాలలో ఆలిండియా స్థాయిలో 1475వ ర్యాంక్ సంపాదించి, సిఐఎస్ఎఫ్ విభాగంలో సబ్ ఇన్స్పెక్టర్ గా అన్వేష్ ఎంపికయ్యాడని తెలిపారు. అన్వేష్ మోడల్ పాఠశాలలో పదవ తరగతి వరకు చదువుకున్నాడని,అతని తండ్రి శంకర్ ఆటో నడుపుతూ, కుటుంబాన్ని పోషిస్తున్నాడన్నారు. పేద కుటుంబం నుండి వచ్చిన అన్వేష్ పట్టుదలతో చదివి, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సంపాదించి, మోడల్ స్కూల్లో చదివే విద్యార్థులకు ఆదర్శంగా నిలవడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు.

## ఉపాధి హామీ పనుల రికార్డ్ అందజేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**
మండలంలోని ఉపాధి హామీ పథకానికి సంబంధించిన మొత్తం పనుల రికార్డును సామాజిక తనిఖీ బృందానికి సమర్పించాలని మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ ఉపాధి హామీ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శులకు సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో సామాజిక తనిఖీ పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గురువారం మండలంలో సామాజిక తనిఖీ బృందం పర్యటిస్తుందని, మొత్తం రికార్డులు వారికి సమర్పించాలని తెలిపారు. అనంతరం ఫీల్డ్ మీద పనిచేసే ఉపాధి హామీ కూలీలు వడదెబ్బ బారిన పడకుండా, వారికి పంచెందుకు మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంచాయతీ కార్యదర్శులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి బీరయ్య, అడిషనల్ ప్రోగ్రాం అధికారి రజియా, సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఎస్టీఎం, ఎస్ఆర్పి, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు,అన్ని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.




## ఉగాది పురస్కారం అందుకున్న ఇబ్రహీం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**



ఉగాది పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మంజునాథ గార్డెన్లో మంగళవారం క్రేజీ స్టార్స్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో మా ఊరు సేవ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ ఇబ్రహీం ను నిర్వహకులు ఉగాది పురస్కారంతో సత్కరించారు. రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, క్రేజీ స్టార్స్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది ఉత్సవాల్లో భాగంగా జిల్లాలో వివిధ రంగాల్లో రాణిస్తున్న వారికి ఉగాది పురస్కారాలు అందజేయగా, పట్టణంలోని 24వ వార్డు ఊరు మందమర్రి గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు, మా ఊరు సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ఎండీ ఇబ్రహీం ను క్రేజీ స్టార్స్ డ్యాన్స్ వ్యవస్థాపకుడు అంతడుపుల నాగరాజు, సినీ రచయిత(బలగాం సినిమా ఫేం) సురేష్ ల చేతుల మీదుగా ఉగాది పురస్కారం అందించి, ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇబ్రహీం మాట్లాడుతూ, సామాజిక సేవా రంగంలో తాను చేస్తున్న సేవలను గుర్తించి ఉగాది పురస్కారం అందజేయడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అదేవిధంగా నిర్వాహకులు ఉప్పులేటి నరేష్, డాన్స్ అకాడమీ సభ్యులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అంగరంగ వైభవంగా బీరయ్య దేవుని కళ్యాణ మహోత్సవం



**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**
మంచిర్యాల జిల్లాలోని ఆవడం గ్రామంలో బుధవారం అంగరంగ వైభవంగా బీరయ్య దేవుని కల్యాణం మహోత్సవం నిర్వహించారు. గత వారం రోజులుగా బీరయ్య కమరతి దేవిదేవుని పెద్ద పండుగను కురుమ కులస్తులు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా డోలు మేళాలు, బిర్న కళాకారుల వేషాలు, మహిళల బోనాలతో గ్రామంలో జాతర వైభవం నెలకొంది. బుధవారం బీరయ్య,కమరతి దేవి ల కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుంట శ్రీశైలం పాల్గొని, భగవంతుని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను సంఘం కుల పెద్దలు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘానికి 10,116 రూపాయల విరాళం అందజేశారు. అనంతరం శ్రీశైలం మాట్లాడుతూ, బీరయ్య దేవుని ఆశీస్సులు కురుమ కులస్తుల మీద ఎల్లవేళలా ఉంటూ, వారి పిల్ల పాపలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని భగవంతుని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం యువత అధ్యక్షులు వేనంక శ్రీనివాస్, జిల్లా నాయకులు కంగొండ మధు, కురుమ సంఘం పెద్దలు,నాయకులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
11-04-2024



# కాల్షియం కార్బైడ్ పండ్లు ప్రాణాంతకాలు

- డాక్టర్ విజయ్ రాంపల్లి, మెడికల్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, హెపటాలజిస్ట్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



పండ్లంటే ఎవరికి ఇష్టం ఉండదు! అందులోనూ మామిడి, అరటి, యాపిల్ అంటే నోరూరనివారు ఎవరుంటారు..? కాని ఆ పండ్లని మగ్గపెట్టేందుకు వాడే విషపదార్థాల గురించి వింటుంటేనే భయం కలుగుతోంది. మరీ ముఖ్యంగా కార్బైడ్ తో పండించిన పండ్లని ముట్టుకోవాలంటేనే దడ పుడుతోంది. మరి నిజంగానే కార్బైడ్ అంత ప్రమాదకరమైనదా..? అయితే దాన్ని ఎందుకు వాడుతున్నారు..? ప్రజారోగ్యాన్ని పరిరక్షించాల్సిన భాద్యత ప్రభుత్వానిదే. కేవలం వ్యాపార ప్రయోజనాల కోసం నిర్లక్ష్యం వహిస్తే ప్రజారోగ్యంపై తీవ్ర పరిణామాలు ఎదురవ్వడం ఖాయమని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని రెనోవా హాస్పిటల్ వైద్యులు గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్, హెపటాలజిస్ట్ డాక్టర్ విజయ్ రాంపల్లి మాట్లాడుతూ కార్బైడ్ పండ్లతో కేన్సర్ వచ్చే ప్రమాదం ఉంటుందని. వాంతులు, నీళ్ల వీరేచనాలు, రక్తంతో కూడిన జిగట విరేచనాలు, కడుపులో, ఛాతీలో మంట, విపరీతమైన దాహం, నీరసం, కళ్లలో దురద, మంట, చర్మంపై పుండ్లు, నోరు, ముక్కు,గొంతు లో దురద, దగ్గు, గొంతునొప్పి, శ్వాస సరిగా అందకపోవడం.వంటి ప్రభావాలు కనిపిస్తాయన్నారు. కేల్షియం కార్బైడ్‌లో అర్సెనిక్, ఫాస్ఫరస్ అనే రసాయనాలు ఉంటాయని. ఇవి అధిక మోతాదులో శరీరంలోకి చేరితే ఏర్పడే సమస్యలు అన్నీఇన్నీ కావని హెచ్చరించారు. తలనొప్పి, కళ్లు తిరగడం, నిద్రలేమి మొదలు కొని నరాలకు సంబంధించిన నానారకాల సమస్యలకూ ఇది దారి తీయవచ్చునాని చర్మం మీద కూడా కార్బైడ్ ప్రభావం అధికంగా ఉంటుందన్నారు. దద్దుర్లు నుంచి చర్మ క్యాన్సర్ వరకూ కార్బైడ్ పండ్లని తినేవారిలే ఎలాంటి రోగమైనా తలెత్తవచ్చు. ఇక గుండె, మెదడు, కీళ్లు, జీర్ణాశయం వంటి శరీర భాగాల మీద ఈ కార్బైడ్ తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు. గర్భిణీ స్త్రీలు కనుక కార్బైడ్‌తో మగ్గపెట్టిన పండ్లని తింటే... అవి వారికీ, వారి కడుపులో ఉన్న బిడ్డకీ కూడా ప్రమాదమని తెలిపారు.స్వచ్ఛమైన నాణ్యమైన సహజ సిద్ధంగా లభించే పళ్ళను మాత్రమే తీసుకోవాలని డాక్టర్ విజయ్ రాంపల్లి సూచించారు.

## గ్రామ పార్టీ అధ్యక్షుడిని పరామర్శించిన డోర్నకల్ నియోజక వర్గ ఎమ్మెల్యే



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక దంతాలపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎల్లు శ్రీనివాస్ రెడ్డిని డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ బుధవారము పరామర్శించినారు. వివరాల్లోకి వెళితే గ్రామ పార్టీ అధ్యక్షుడు కి చేతి విరిగిన కారణంగా దంతాలపల్లిలో శ్రీనివాసరెడ్డి సొంత నివాసమునకు వచ్చి పరామర్శించి వెళ్ళినారు. ఈ కార్యక్రమంలో దంతాలపల్లి ఎంపిటిసి నెమ్మది యాకయ్య మండల నాయకులు పొన్నూటి బాలాజీ, మాజీ సర్పంచ్ సుస్మిత రవీందర్ మాజీ ఉపసర్పంచ్ బొల్లు శిరీష వీరన్న గ్రామ పార్టీ కాంగ్రెస్ నాయకులు వెంకన్న, కొమ్ము వాసు, సాదు లింగారెడ్డి, మండల నాయకులు గురుపాల్ రెడ్డి, పొద్దుటూరు చంద్రమోహన్, సంజీవరెడ్డి, బిక్షం రెడ్డి, సాయి ప్రశాంత్, మహేష్, సంపత్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

టైమ్స్ అఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి - రామయంపేట్

మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో గల ప్రభుత్వ ఆసుపత్రి నందు రోజు వచ్చే ప్రజల కోసం లయన్స్ క్లబ్ రామాయంపేట ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఎండల తీవ్రత విపరీతంగా పెరగడంతో ఆసుపత్రికి వచ్చేవారు దాహం తీర్చడం కోసం ఈ చలివేంద్రం ఏర్పాటు చేశారు.ప్రతిరోజు స్వచ్ఛమైన చల్లని నీరు అందించడానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు లింబాద్రి,లైన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




## మెదక్ ఎంపీగా నీలం మధును గెలిపించుకుంటాం...

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ జిల్లా ఉమ్మడి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థిగా బరిలో నిలిచిన యువ నేత నీలం మధు ముదిరాజ్‌ని పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్యనేతలు, కార్యకర్తలు, అభిమానులు మర్యాదపూర్వకంగా కలుస్తున్నారు. చిట్కుల్ లోని క్యాంపు కార్యాలయానికి ఉదయం నుంచే పెద్ద ఎత్తున నాయకులు చేరుకొని నీలం మధును కలిసి ఆప్యాయంగా పలకరిస్తున్నారు. ఇవాళ నర్సాపూర్ మండలం తుగ్గరాంపేట తండాకు చెందిన మాణిక్యరావు, వర్గల్ కు చెందిన చక్రవర్తి టీం, వెల్టూర్ సదాశివపేట కు చెందిన హిందూ మద్దూర్ సభ స్టేట్ ప్రెసిడెంట్ మల్లేశం, మధు, లక్ష్మణ్, రమేష్, రాములు, అలాగే సిద్ధిపేటకు చెందిన పలువురు, 15 మంది క్రిస్టియన్ చర్చిల ఫాదర్లు, అమీన్పూర్, దాదిగూడెం, జిన్నారం, నాసిపూర్, నందిగామ, కంది, సంగారెడ్డి పట్టణానికి చెందిన నేతలు, నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో క్యాంప్ ఆఫీస్ కు చేరుకొని నీలం మధుని కలుసుకున్నారు. ఈ సందర్భంగా నీలం మధుని శాలువాలతో సన్మానించి, సంఘీభావం తెలిపారు. ఎన్నికల్లో తామంతా నీ వెంటే ఉండి, గెలిపించుకుని తీరుతామని నీలం మధుకి భరోసా ఇస్తున్నారు.

## నిజాంపేట మండలంలో ఘనంగా శ్రీ పెద్దమ్మతల్లి 5వ వార్షికోత్స వేడుకలు

ట్రాక్టర్ పై శ్రీ పెద్దమ్మ పెద్దిరాజు విగ్రహాల ఊరేగింపు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండల కేంద్రంలో గల శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం ఐదవ వార్షికోత్సవ వేడుకలు నేటి నుండే ప్రారంభమయ్యాయని ముదిరాజ్ సంఘం సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి కళ్యాణోత్సవంలో భాగంగా మొదటి రోజున గణపతి పూజ, పుణ్యా వచనం, గంగ తెప్పని విడుచుట, జరుగుతుందని తెలిపారు. బుధవారం ముదిరాజ్ సంఘం నాయకుల ఆధ్వర్యంలో అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పంజాబాబు,పంజా మహేందర్, పంజా గణేష్, మాసుల కరుణాకర్, జిపి స్వామి తదితరులు పాల్గొన్నారు

## రోడ్డుపై ధాన్యం ఆరబోయకండి వాహనాదారులకు ఇబ్బంది కలిగించకండి

రైతులకు విజ్ఞప్తి చేసిన నిజాంపేట మండల ఎస్సై శ్రీనివాసరెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజాంపేట్



మెదక్ జిల్లా నిజాంపేట మండలంలో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ఆరబోయడానికి ఎక్కువగా రహదారులను ఉపయోగించుకుంటారు. ఈ విధంగా ఉపయోగించుకుంటున్న సమయంలో వాహనదారులకు చాలాసార్లు ప్రమాదాలు జరిగిన సంఘటనలు ఉన్నాయి. కాబట్టి రైతులు పండించిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబోయకూడదని నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డుపై దాన్యం ఆరబోస్తే వాహనదారులు ఆ ధాన్యం కుప్పలను ఢీకొని రాత్రి సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. కాబట్టి రైతులూ కూడా ఎవరికి ఇబ్బంది కలిగించకుండా కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని ఆరబోసుకొని అమ్మకాలు జరుపుకోవాలని రైతులకు తెలియజేశారు .

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ 11వ వార్డు కౌన్సిలర్

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ జిల్లా పట్టణ కేంద్రంలోని 11వ వార్డుకు చెందిన బిఆర్ఎస్ కౌన్సిలర్ మహమ్మద్ సమీ, మరియు పట్టణానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పార్టీలకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం అన్నారు ఈయన వెంట మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నువ్వు సీఎంవా... చెడ్డి గ్యాంగ్ లీడర్‌వా..?

సీఎం రేవంత్ రెడ్డి మాటల తీరుపై మండిపడ్డ హరీష్ రావు

శ్రీ సిద్ధి గణపతి దేవాలయం ఆవరణలో ఎన్నికల ప్రచార రథాన్ని ప్రారంభించిన్న హరీష్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త-మెదక్ జిల్లా ప్రతినిధి



మెదక్ పార్లమెంట్ స్థానం బీఆర్ఎస్ పార్టీ అడ్డా. మెదక్‌లో వెంకట్రామి రెడ్డి ఘన విజయం సాధించబోతున్నారు. 2004 నుంచి మెదక్‌లో బీఅర్ఎస్ పార్టీ గెలుస్తున్నదని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు.ఇవాళ(బుధవారం) పటాన్ చెరువు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని శ్రీ సిద్ది గణపతి దేవాలయం (గణేష్ గడ్డ) ఆవరణలో బీఆర్ఎస్ మెదక్ లోక్‌సభ ఎన్నికల ప్రచార రథాలను ప్రారంభించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సిరిసిల్లలో వడ్ల బోనస్ గురించి మాట్లాడితే రేవంత్ రెడ్డి డ్రాయర్ ఊడదీస్తా అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నువ్వు సీఎంవా.. చెడ్డి గ్యాంగ్ లీడర్‌వా రేవంత్ రెడ్డి అంటూ ఫైర్ అయ్యారు. ఎన్నికల ముందు తియ్యగా నోటితో మాట్లాడిన రేవంత్ ఇప్పుడు నొసటితో వెక్కిరిస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ పరిస్థితి పాలపొంగులాగా ఉందన్నారు. ఎంత స్పీడ్‌గా కాంగ్రెస్ పార్టీ గ్రాఫ్ పెరిగిందో అంతే వేగంతో గ్రాఫ్ పడిపోయిందన్నారు. కాంగ్రెస్ పార్టీ 100 రోజుల పాలనలో అన్నివర్గాల్ని మోసం చేసిందన్నారు. ఏ మొహం పెట్టుకొని ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. కాంగ్రెస్ అభయహస్తం అక్కరకు రాని హస్తంలాగా తయారైందన్నారు. గులాబీ జెండా పుట్టినప్పటి నుంచి మెదక్ పార్లమెంట్ స్థానాన్ని బీఅర్ఎస్ గెలుస్తున్న విషయాన్ని గుర్తు చేశారు హరీశ్ రావు. మళ్లీ మెదక్ పార్లమెంట్‌లో తిరుగులేని మెజారిటీతో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. ఓట్ల కోసం ప్రజలను నమ్మించి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రూ.4 వేల పింఛన్లు, రైతుబంధు, మహిళలకు రూ.2,500 ఇలా ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతులకు గారడి మాటలు చెప్పారన్నారు హరీష్ రావు. రేవంత్ రెడ్డి కేసీఆర్ పై తిట్ల పురాణం మొదలు పెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసింది.. రేవంత్ రెడ్డి తిట్ల కోసమా ? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఫేక్ వార్తలు, లీకులతో దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. రైతులను పట్టించుకోలేదని చెప్పారు. వెంకట్రామిరెడ్డి అధికారిగా మెదక్ జిల్లా ప్రజలకు సేవ చేశారని తెలిపారు. తెల్లాపూర్‌లోనే నివాసం ఉంటారు..మంచి మనిషి, పరిపాలన అనుభవం ఉండి ప్రజలకు అందుబాటులో ఉండే వెంకట్రామిరెడ్డిని గెలిపించాలని కోరారు. దుబ్బాక ప్రజలు బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావును చిత్తు చిత్తుగా ఓడించారని అంటూ పదేళ్ల బీజేపీ పాలనలో ప్రజలకు చేసింది ఏమీలేదన్నారు. భవిషత్తు అంతా బీఅర్ఎస్ పార్టీ దేనని స్పష్టం చేశారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీయేనని, మన ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేసే వెంకట్రామి రెడ్డిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు హరీశ్ రావు.

# మద్యం ప్రియులకు దొరకని బీర్లు..

మద్యపానం ఆరోగ్యానికి హానికరం అని చెప్పినా..వినట్లేదు..!

మందు ప్రియులు..

నాలుగు నెలల్లోనే 2,96,977. కేసులు అమ్మకం..


206.70కోట్ల విక్రయాలు..

మెదక్ జిల్లాలో 49 వైన్ షాపులు, ఐదు బార్లు..

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మెదక్ జిల్లాలో మండుటెండల్లో చల్లని బీరు తాగి ఉప్పమానం పొందాలనుకునే మందుబాబులకు కష్టకాలం వచ్చి పడింది. వైన్ షాపుల్లో బ్రాండెడ్ బీర్లు దొరకని పరిస్థితి నెలకొంది. మద్యం డిపోలు ప్రధాన బ్రాండ్ల బీర్లపై రేషన్ విధించడంతో అటు వైన్‌షాప్ యజమానులు.. ఇటు కొనుగోలు దార్లు నిరుత్సాహానికి గురవుతున్నారు. దీంతో మద్యం ప్రియులు దొరికిన దానితోనే సరి పెట్టుకుంటున్నారు. ఒక్కో షాపునకు ఇండెక్స్ ఆధారంగా 20 నుంచి 25 కేసులు ఇస్తుండగా.. ఇది ఒక రోజుకు కూడా సరిపోదని మద్యం వ్యాపారులు పెదవి విరుస్తున్నారు. జిల్లాలో మెదక్, రామాయంపేట, నర్సాపూర్‌లో ఎక్సైజ్ స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో 49 వైన్ షాపులు, ఐదు బార్లు ఉన్నాయి. ఈయేడు ఎక్సైజ్ సంవత్సరం డిసెంబర్‌లో ప్రారంభమైంది. అదే సమయంలో అసెంబ్లీ ఎన్నికలు ఉండటంతో కొంత మేర మద్యం అమ్మకాలు పెరిగాయి. గతేడాది డిసెంబర్ నుంచి మార్చి వరకు రూ.194.68 కోట్ల మద్యం విక్రయాలు జరుగగా, ఈసారి నాలుగు నెలల కాలంలో రూ.206.71 కోట్ల విక్రయాలు జరిగాయి.



### మందు బాబుల పరేషాన్..

వేసవి ఎండలు ముదరడంతో మద్యం ప్రియులు ఎక్కువగా బీర్లు తాగడానికి మొగ్గు చూపుతున్నారు. కానీ ప్రస్తుతం నీటి కొరత, బీర్ల ఉత్పత్తి షరతులు తదితర కారణాల వల్ల బీర్ల కొరత ఏర్పడింది. అలాగే బీరు కాలపరిమితి 6 నెలలు ఉండటంతో ఎక్కువ కాలం నిల్వ ఉంచలేని పరిస్థితి. గతేడాది నాలుగు నెలల కాలంలో 2,68,763 కేసులు అమ్మగా, ఈయేడు మార్చి 31 వరకు 2,96,977 కేసులు అమ్ముడయ్యాయి. ప్రస్తుతం సాధారణ బ్రాండ్లు లభిస్తున్న ప్పటికీ వినియోగదారులు ఎక్కువగా ఇష్టపడే బ్రాండ్లు దొరకడం లేదు. దీంతో ఇండెక్స్‌కు అనుగుణంగా 20 నుంచి 25 కేసులు లభ్యతను బట్టి ఇస్తున్నారు. అలాగే సామాన్యుడికి అందుబాటు ధర కలిగి, నిత్యం ఎక్కువగా అమ్ముడు పోయే ఓ బ్రాండ్ లిక్కర్ కొరత కారణంగా దానికి కూడా రేషన్ విధించినట్లు మద్యం వ్యాపారులు తెలిపారు. ఎక్సైజ్ స్టేషన్ల వారీగా మద్యం అమ్మకాలు చూస్తే గతేడాది నాలుగు నెలలు (డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి, మార్చి) నర్సాపూర్‌లో రూ.7,172.2 లక్షలు విక్రయాలు జరుగగా ఈసారి నాలుగు నెలలు రూ.7,888.2 లక్షలు, మెదక్‌లో గతేడాది రూ.6,847.6 లక్షలు ఉండగా, ఈసారి రూ.6,902.4 లక్షలు, రామా యంపేటలో గతేడాది రూ.5,447.9 లక్షలు కాగా, ఈసారి రూ.5,880.2 లక్షలు విక్రయించాయి. మొత్తం మీద గతేడాది నాలుగు నెలలతో పోలిస్తే ఈసారి జిల్లా వ్యాప్తంగా 6.18 శాతం మద్యం విక్రయాలు వృద్ధి చెందాయి. అలాగే గతేడాది బీర్లతో పోలిస్తే ఈ నాలుగు నెలల్లోనే బీర్ల వినియోగం 10.50 శాతం పెరిగింది. ప్రతీయేటా వేసవి కాలంలో బీరు సరఫరాలో కొరత ఏర్పడుతుంది. డిమాండ్ కనుగుణంగా సరఫరా లేక పోవడంతో ప్రధాన బ్రాండ్లపై రేషన్ విధిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు.

TIMES OF VARTHA (11-04-24)F_times of varha main (13-2).qxd 4/11/2024 6:06 AM Page 4



## టైమ్స్ ఆఫ్ వార్త ఎఫెక్ట్ తో కదిలిన యంత్రాంగం

- బడ్జెట్ లేదు నీరు పోయడం లేదు వార్తకు స్పందించిన అధికారులు
- అటవీ జంతువుల దాహం తీరుస్తున్న సాసర్ ఫీట్లు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్




గత కొద్ది రోజుల క్రితం టైమ్స్ ఆఫ్ వార్త పత్రికలో బడ్జెట్ లేదు నీరు పోయడం లేదు అనే శీర్షికకు స్పందించిన అధికారులు వెంటనే ప్రత్నమ్నాయ చర్యలు చేపట్టారు. మెదక్ జిల్లా రామంపేట మండలం అటవీ ప్రాంతంలో అడవి జంతువుల దాహం తీర్చడానికి నిర్మించిన సాసర్ ఫీట్లలో ట్యాంక్ ర్ లో నీటిని తీసుకెళ్లి నింపుతున్నారు. ఈ విధంగా ఎప్పుడు నీళ్లు అయిపోతే అప్పుడు సాసర్ పెట్లను నింపుతున్నారు. రామయంపేట్ అటవీ రేంజ్ ప్రాంతంలో 105 సాసర్ ఫీట్లు ఉన్నాయి. వీటిని క్రమం తప్పకుండా గత పది రోజుల నుంచి నీటిని నింపుతున్నట్లు ఎఫ్ ఆర్ వో విద్యాసాగర్ తెలిపారు.

# నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునః ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తున్నరైతాంగం..

### చక్కెర కర్మాగారం పున:ప్రారంభించాలని ప్రభుత్వానికి కమిటీ లేఖ
### ఓటిఎస్ పద్ధతి ద్వారా 51% రాయితీతో అప్పులను చెల్లిస్తామని కమిటీ స్పష్టీకరణ
### చెరుకు రైతన్న జీవితాల్లో నూతన వెలుగులు
### ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పై ఆనందం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధీకరణపై తుదిఅడుగులు ప్రారంభం అయ్యాయని, చక్కెర కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించాలని ప్రభుత్వానికి నిజాం షుగర్స్ పునరుద్ధీకరణ కమిటీ లేఖ ద్వారా స్పష్టం చేసిందని నిజాం షుగర్స్ పునరుద్ధీకరణ కమిటీ మెంబర్, నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. 2002-2003 నుండి 2014-2015 వరకు మొత్తంగా 13 సీజన్స్ నడిపించిందని, బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2014 లో లే ఆఫ్ ప్రకటించి చెరుకు రైతులను కడుపుకొట్టిన ప్రభుత్వం బిఆర్ఎస్ పార్టీదని ఆయన మండిపడ్డారు. లే ఆఫ్ ప్రకటించిన నాటి నుండి నిజాం షుగర్స్ పై స్పష్టత ప్రకటించకుండా ప్రవేటీకరణ చేసి, నిజాం షుగర్స్ ఆస్తులను అమ్ముకునేందుకు ఆనాటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పాటుపడ్డారని ఆయన ఆరోపించారు. మొత్తంగా మూడు యూనిట్ లు బోధన్, మెదక్, మెట్ పల్లి యూనిట్ లతో కలుపుకోని సుమారుగా 407 కోట్ల రూపాయల అప్పులను ఆనాటి ప్రభుత్వం మిగిల్చిందని ఆయన అన్నారు. అనంతరం 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో నిజాం షుగర్స్ కర్మాగారాలపై స్పష్టత తీసుకువస్తామని చెప్పిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని, అందుకే ముఖ్యమంత్రి స్వయంగా నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధీకరణ కమిటీని వేయడమే కాకుండా కమిటీ ఏ నిర్ణయం తెలుపుతదో ఆ నిర్ణయం ప్రకారం నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని తిరిగి ప్రారంభిస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటున్న చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని ఆయన అన్నారు. మూడు చక్కెర కర్మాగారాలపై ఉన్న అప్పులను ఓటిఎస్ పద్ధతి ద్వారా 51శాతం రాయితీతో నెలల వారీగా చెల్లిస్తామని ప్రభుత్వానికి సూచించినట్లు కమిటీలో పేర్కొన్నామని తెలిపారు.





### నిజాం షుగర్స్ మెదక్ ప్రాంతానికి వరం...

నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ మెదక్ నియోజక వర్గ ప్రాంతానికి, ఇక్కడి రైతులకు ఒక వరం అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ న్నారు. ఇక్కడి రైతాంగం సుమారుగా 11 వేల ఎకరాల్లో చెరుకును పండించి ఇదే మంబోజిపల్లి ఫ్యాక్టరీలో సుమారుగా 11 వేల ఎకరాల చెరుకు క్రష్షింగ్ జరిగేదని ఆయన అన్నారు. త్వరలోనే నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ పునరుద్ధీకరణపై ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు. దీంతో ఇక్కడి రైతాంగానికి తీపికబురు అని ఆయన పేర్కొన్నారు.

### నిజాం షుగర్స్ పునప్రారంభంపై రైతాంగం హర్షం

పదేండ్లుగా బిఆర్ఎస్ ప్రభుత్వం నమ్మించి రైతన్నలను దగా చేసిందని మెదక్ నియోజక వర్గ చెరుకు రైతన్నలు వాపోయారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెరుకు పంటను పండించి అప్పుల పాలయ్యామని, తిరిగి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితినే రైతన్నలకు మేలు జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేసిన రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంప్లలి రోహిత్ వంద రోజుల్లో ప్రభుత్వం చర్చించడమే కాకుండా కమిటీని ఏర్పాటు చేసేందుకు చేసిన కృషి అనిర్వచనం అని అన్నారు. తిరిగి నిజాం షుగర్స్ ఫ్యాక్టరీని ప్రారంభిస్తే చెరుకు రైతన్నలకు నూతన జీవితాలను ప్రసాదించినట్లు అవుతుందని మెదక్ నియోజ వర్గ రైతాంగం డా. మైనంపల్లి రోహిత్ ను కోరుతున్నారు.

# మెదక్ ఎంపీ సీట్పై కన్నేసిన ప్రధాన పార్టీలు

- గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న పార్టీ నేతలు
- పెరిగిన యువత ఓటర్ల సంఖ్య
- అత్యధిక మెజారిటీ స్థానంలో మహిళా ఓటర్లు

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి







ఇప్పుడు మెదక్ జిల్లా ఎంపీ సీట్ గెలవడం అన్ని ప్రధాన పార్టీలకు చాలా ముఖ్యం.. దీనికోసం మూడు పార్టీల సీనియర్లు ఆ ఎంపీ స్థానంపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఆ పార్లమెంట్ పరిధిలో కలియ తిరుగుతూ ఓటర్లను ప్రసన్నం చేసుకొని పనిలో బిజీ బిజీ అయిపోయారు నేతలు. ప్రధాన పార్టీలన్నీ మహిళాఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించాయి. మెదక్ లోక్సభ నియోజకవర్గంలోని ఆరు అసెంబ్లీ సెగ్మెంట్లలో మహిళాఓటర్లే ఎక్కువగా ఉండడం ఇందుకు కారణం. ఈ నియోజకవర్గం పరిధిలో సిద్దిపేట, మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్ చెరు, దుబ్బాక, గజ్వేల్ ఉన్నాయి. ఇందులో పటాన్ చెరు మినహా మిగిలిన ఆరు సెగ్మెంట్లలో మహిళా ఓటర్లే ఎక్కువ మంది ఉన్నారు. ఓటరు జాబితాల సవరణ అనంతరం నియోజకవర్గంలో 18,12,858 మంది ఓటర్లకు గాను పురుషులు 8,95,777 మంది, మహిళలు 9,16,876 మంది, ట్రాన్స్ జెండర్లు 205 మంది ఉన్నారు. పురుషుల కంటే మహిళా ఓటర్లు 21,009 మంది ఎక్కువగా ఉన్నారు. ఓటర్లు ఎక్కువ గా ఉ ండడమే కాకుండా పోలింగ్లో నూ మహిళలే క్రియాశీలంగా పాల్గొంటారు. ఇదివరకు జరిగిన అన్ని ఎన్నికల్లో మహిళల పోలింగ్ శాతమే అధికంగా నమోదయ్యింది. దీంతో మహిళల మద్దతు ఉంటే గెలుపు సులువు అవుతుందని పార్టీలు నమ్ముతున్నాయి. ఈ క్రమంలో లోక్ సభ ఎన్నికలలో విజయం కోసం కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ ఎస్ మహిళ ఓటర్ల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నాయి.

### అందరి ఆశలు వాళ్లమీదే..

కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఫ్రీ బస్ సౌకర్యం కల్పించడంతోపాటు, గ్యాస్ సిలిండర్ రూ.500కే ఇస్తోంది. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరు మీదే ఇస్తామని ప్రకటించింది. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి స్కీమ్ కింద ప్రకటించిన రూ. 2500 పార్లమెంట్ ఎన్నికల తర్వాత అమలు చేయనున్నట్టు చెప్తోంది. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేద మహిళలకు ఏటా రూ.లక్ష ఇస్తామని మ్యానిఫెస్టోలో చెప్పడంతో మహిళా ఓటర్ల మద్దతు తమకే లభిస్తుందని ఆశిస్తోంది. ఈ అంశాలను పార్టీ ఎన్నికల్లో విస్తృతంగా ప్రచారం చేయనుంది. బీఆర్ఎస్తమ హయాంలో ఇచ్చిన స్కీమ్లు, కాంగ్రెస్ఇచ్చిన హామీల అమలులో వైఫల్యాలను ప్రచారం చేస్తోంది. బీజేపీ కేంద్రప్రభుత్వ పథకాలను ప్రచారం చేయడంతో పాటు రామాలయం సెంటిమెంట్ మీద ఆశలు పెట్టుకుంది.

## మెదక్ పట్టణంలోని చిల్డ్రన్స్ పార్కులో బిజెపి పార్టీ బూత్ కార్యకర్తల సమావేశం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్



మీడియా మిత్రులకు నమస్కారములు మెదక్ పార్లమెంటు స్థాయిలో మెదక్ పార్లమెంట్ లో ఉ న్నటువంటి 2156 పోలింగ్ బూతుల యొక్క అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కోఆర్డినేటర్ మరియు బిఎల్ఎ టు వీరందరితోటి కలిపి రేపు సాయంత్రము మెదక్ పట్టణంలోని చిల్డ్రన్స్ పార్కులో సమావేశము ఏర్పాటు చేయడానికి నిర్ణయించాము రేపు సాయంత్రం ఐదు గంటలకు మెదక్ పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ లో ఈ సమావేశం జరగబోతోంది ముఖ్యంగా బూత్ స్థాయిలో పోలింగ్ బూత్ స్థాయిలో కార్యకర్తలు ఏ విధంగా పని చేయాలి? రానున్న ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు వెళ్లాలి బిజెపి అభ్యర్థికి ఓటు ఎందుకు వేయాలి కు ఎందుకు వేయద్దు కాంగ్రెస్కు ఎందుకు వేయొద్దు అని చెప్పడానికి బూతు స్థాయి ముఖ్య నాయకుల యొక్క సమావేశము రేపు జరగబోతోంది పార్లమెంట్ లోని మూడు జిల్లాలు 7 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు అందరూ కూడా రాబోతున్నారు ఇట్టి కార్యక్రమానికి మెదక్ పార్లమెంటు అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు గారితో పాటు మాజీ మంత్రివర్యులు ఈటల రాజేందర్ గారు కూడా వస్తా ఉన్నారు వారు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతారు కార్యకర్తలు ఏ విధంగా వారి వారి యొక్క పోలింగ్ బూత్ లో పనిచేయాలి వచ్చేనెల 13వ తేదీ వరకు ఏ విధంగా జాగ్రత్తలు వహించాలి కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ మోసపూరితమైనటువంటి ఎత్తుగడలతోపాటు విచ్చలవిడిగా డబ్బులను మద్యాన్ని పంపే ప్రయత్నం కూడా చేయబోతుందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తావున్నది మీరు చూశారు మొన్నటి రోజున సిద్దిపేటలో టిఆర్ఎస్ అభ్యర్థి మరి ఇంకా అతను కలెక్టర్గా గా ఉన్న అనుకుంటున్నాడా మరి రాజకీయంలోకి వచ్చిన అనుకుంటున్నాడా అది అర్థం కావట్లేదు ప్రభుత్వ ఉద్యోగులను సమావేశం ఏర్పాటు చేసి వాళ్లకు కూడా ఇబ్బందికి కావడానికి కారకులైనటువంటి టిఆర్ఎస్ అభ్యర్థి మీద కూడా చర్యలు తీసుకోవాలని మేము ఈసీకి కూడా కంప్లైంట్ చేయడం జరిగింది ఎలక్షన్లో అయ్యేటంతవరకు కూడా ఎవరి పోలింగ్ బూత్ పరిధిలో వారు పని చేయాలి పోలింగ్ బూతుల లో కార్యకర్తలు అందరూ కూడా వారిగా పన్నా ప్రముఖ్ ల వారిగా ఇళ్లవారిగా డివైడ్ చేసుకొని ఆయా ఇంటికి వెళ్లి ఆ ఓటర్ను కలిసి నరేంద్ర మోడీ గారిని మూడోసారి ప్రధానమంత్రి కావడానికి పనిచేయాలని చెప్పాలి , పదకొండవ స్థానంలో ఉన్నటువంటి భారతదేశాన్ని ప్రపంచంలో 5 ఐదో స్థానానికి రావడం నరేంద్ర మోడీ గారి నాయకత్వం వల్ల జరిగింది మూడోసారి ప్రధానమంత్రి అయిన తర్వాత మూడోసారి ప్రధానమైతే అయితే మరి ఐదవ స్థానం నుంచి ప్రపంచంలో మూడవ స్థానానికి తీసుకరావడానికి ప్రయత్నం చేస్తారు వికసిత భారత్ సంకల్పము ఏదైతే లక్ష్యంగా ఉందో 2047 వరకు రాబోయే రోజుల్లో విశ్వ గురువుగా ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా భారతదేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లడానికి కంకణ బద్ధులై నరేంద్ర మోడీ గారు పనిచేస్తున్నారు. దీనికై సన్నాహక సమావేశము రేపు సాయంత్రం 5 గంటలకు మెదక్ పట్టణంలోని చిల్డ్రన్స్ పార్క్ లో జరగబోతా ఉన్నది దీనికి అందరూ కూడా రావాలని మీడియా ద్వారా అప్లై చేస్తా ఉన్నాను అదేవిధంగా పాత్రికే సోదరులు కూడా హాజరు కాగలరు.

## పండుగపూట విశాదం

### వడ్లు నేర్పుతుండగా సృహతప్పడముతో ఆసుపత్రి తరలింపు
### చికిత్స అందిస్తుండగా మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ కేంద్రములో పండుగపూట విశాదచాయలు అలుముకున్నాయి.మాక్లూర్ కేంద్రానికి చెందిన వ్యక్తి,ఉగాది పండుగ రోజు మరణించినసంఘటన వెలుగు చూసింది. మాక్లూర్ ఎ ఎస్ ఐ కె. గంగాధగార్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి.మాక్లూర్ కేంద్రానికి చెందిన పట్నం చినసాయిలు,తండ్రి లింగన్న వయస్సు 53 సంత్సరాలుగల వ్యక్తి,కృష్ణనగర్ వ్యవసాయపనులనిమిత్తం వడ్లు నేర్పాటానికి ఉదయం 8 గంటలకు ఇంటినుండి బయలు దేరి వెళ్లాడు .వడ్లు నేర్పుతుండగా ఒక్కసారిగా ఈ వ్యక్తి,సృహతప్పి పడిపోయాడు.అక్కడున్నవారు గమనించి, అతనిని చికిత్స నిమిత్తం నిజామాబాద్ జనరల్ ఆసుపత్రికి తరలించారు.సాయిలు కొద్ది సేపటికి మరణించినట్లు డ్యూటీ డాక్టర్ తెలిపారని, మృతుడు ఎండా దెబ్బవలనన, లేక గుండె నొప్పి వలననా మరణించిన విషయం తెలియాల్సి యున్నదని, మృతుని భార్య,పట్నం బాగిర్తు పిర్యాదు మేరకు, కేసునమోదు చేసి, దర్యాప్తు చేస్తునట్లు ఎ ఎస్ ఐ కె.గంగాధర్ తెలిపారు.

## పోచమ్మ తల్లి కళ్యాణ మహోత్సవానికి రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా పాపన్నపేట మండలం కోడిపాక గ్రామస్తులు మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ ను మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో నిర్వహించే శ్రీ పోచమ్మ తల్లి దేవాలయ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గుట్ట కింద పల్లి మాజీ సర్పంచ్ వెంకటేశం

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ మండలం గుట్ట కిందిపల్లి బీ ఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ వెంకటేశం మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనాంపల్లి రోహిత్ రావు సమక్షంలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే అన్ని వర్గాలకు సమన్యాయం చేకూరుతుందని ఇచ్చిన మాట ప్రకారం ఏ కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారంటీలను అమలు చేస్తుందని అందు వలనే కాంగ్రెస్ పార్టీలో తన కార్యకర్తలతో పాటు చేరినట్లు తెలిపారు



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
11-04-2024


# బోనస్ ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసింది

## ఎంపీ అరవింద్

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





రైతులు పండించిన పంటలకు రూ.500ల బోనస్ ధరను చెల్లించి కొనుగోలు చేస్తామని మోసపూరిత హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని, బోనస్ ఇవ్వడం పక్కన పెడితే ఉన్న ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ప్రభుత్వం ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో పూర్తిగా విఫలమైందని , అంతేకాకుండా అధికారంలోకి వచ్చేందుకు అసెంబ్లీ ఎన్నికల ముందు 6గ్యారంటీలు హామీలను గుప్పించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందని ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఆరు హామీలను నెరవేర్చింది లేదని ఎంపీ అరవింద్ ఆరోపించారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ మేరకు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలో తమకు ఎదురవుతున్న సమస్యలను ఎంపీ అరవింద్‌కు విన్నవించుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రంలో తమకు గన్ని సంచులు ఇవ్వడం లేదని, హమాలీలు లేరంటూ ధాన్యాన్ని కొనుగోలు చేయడం నిలుపుదల చేశారని, ధాన్యం సంచులను కుట్టేందుకు సుతిలీలు సైతం రైతులే తెచ్చుకోవాలని హుకుం జారీ చేస్తున్నారని రైతులు తెలిపారు. ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమైన నాలుగు ఐదు రోజుల వరకు పెద్ద పెద్ద రైతుల ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేశారని, తమలాంటి చిన్న సన్న కారు రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం నిలుపుదల చేశారని ఆరోపించారు. వాతావరణ శాఖ వర్ష సూచన తామంతా భయాం దోళనకు గురవుతున్నామని వెంటనే ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పునః ప్రారంభించాలని వారు ఎంపీ అరవింద్ ను కోరారు. అనంతరం ఈ విషయమై ఎంపీ అరవింద్ జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యన్ని తూకం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం ఎంపీ అరవింద్ విలేకరులతో మాట్లాడుతూ....కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను గుప్పించి గద్దెనెక్కిందని ఇప్పుడు అన్నం పెట్టె రైతులకు అడగకుండానే కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యనికి 500 రూపాయల బోనస్ ప్రకటించి మోసం చేసిందని అన్నారు. అకాల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ ప్రకటన నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడవకుండా ఎలాంటి సౌకర్యాలు కల్పించాలేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. రైతులంతా ఇబ్బందుల్లో ఉంటే ఎమ్మెల్యే లు ఎక్కడ ఉన్నారని, రైతుల సమస్యలు వారికి పట్టవా అని అన్నారు. పసుపు రైతులు రోడ్డెక్కి పసుపు బోర్డును ఎలా సంపాదించారో అలాగే ధాన్యం రైతులు కూడా ఎమ్మెల్యేల ఇంటిని ముట్టడించి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.ఎంపీ అరవింద్ వెంట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి, బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు ఇంద్రకరణ్, బోధన్ అసెంబ్లీ బీజేవైఎం కో కన్వీనర్ సూరకిరణ్, జెనరల్ సెక్రటరీ గెంటే శ్రీనివాస్, బీజేపీ నాయకులు చారీ,సాయి,రమణ రెడ్డి,హన్మంత్, శివ చైతన్య, బట్టు రాజు, సుధాకర్,లక్ష్మణ్ గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా వేసవి తీవ్రతలోనూ నియమనిష్ఠలతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు నిర్వర్తించడం ఎంతో గొప్ప విషయమ న్నారు. అన్ని వర్గాల ప్రజలు సుఖః సంతోషాలతో కాలం వెళ్లదీయాలని, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. నెల రోజుల పాటు ప్రత్యేక ప్రార్థనలు, ఉపవాస దీక్షలు, దాన ధర్మాలతో ఆధ్యాత్మిక కార్యక్రమాలలో నిమగ్నమైన ముస్లిం సోదరులు, అదే స్ఫూర్తితో గురువారం నాటి ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ ను కూడా భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు.

# పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు బకాయిబడ్డ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ ఆండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ నిజాంబాద్ జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఎలక్షన్ కమిషన్ అనుమతి తీసుకొని చాలా కాలంగా పెండింగ్లో ఉన్న డి ఏ లను విడుదల చేసేందుకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు కే. రామ్మోహన్రావు అధ్యక్షతన జరిగిన పత్రికా విలేకరుల సమావేశంలో పెన్షనర్లకు సంబంధించి మెడికల్ బిల్లులు, పదవీ విరమణ కు సంబంధించిన అనేక బిల్లును ఇప్పటికీ ఈ కుబేర్ లో పెండింగ్ లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఎస్. మదన్మోహన్ ఉపాధ్యక్షుడు బోజారావు, నిజామాబాద్ అధ్యక్షుడు శిర్ప హనుమాన్లు, జిల్లా నాయకులు బన్సీలాల్, రాధా కిషన్, రాజేందర్, పూర్ణచంద్రరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# కామ్రేడ్ జార్జ్ రెడ్డి 52 వర్ధంతి సభలను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



ఉస్మానియా అరుణతార, పి.డి.ఎస్.యూ సంస్థాపకులు, హైదరాబాద్ చేగువేరా కామ్రేడ్ జార్జ్ రెడ్డి 52 వ వర్ధంతి సభలను వారం రోజుల పాటు జరపాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ విశ్వవిద్యాలయంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ముందర జార్జ్ రెడ్డి 52 వర్ధంతి సభల బ్రోచర్స్ విడుదల చేశారు. ఈ సందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ కామ్రేడ్ జార్జ్ రెడ్డి నాయకత్వాన ఉస్మానియా యూనివర్సిటీలో పి.డి.ఎస్.యూ విద్యార్థి సంఘం పురుడు పోసుకున్నదాని, క్యాంపస్ లో మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా, యూనివర్సిటి సమస్యలపై నిరంతరం పోరాటం చేశారని, జార్జ్ రెడ్డి జీవిత చరిత్రను విద్యార్థుల పాఠ్యాంశాల్లో చేర్చాలని అన్నారు. నేడు విద్యారంగాన్ని కాషాయీకరించే కుట్రలో భాగంగా నూతన జాతీయ విద్యా విధానం 2020 తీసుకువచ్చారని, జార్జి రెడ్డి ఉద్యమస్ఫూర్తితో మతోన్మాద ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తే.యూ పి డి ఎస్ యూ నాయకులు ప్రిన్స్, అక్షయ్, అనూష, నవ్య, వివేకా వర్ధిని, రేణుకా, మహేష్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# వేసవికాలంలో మంచినీటి కొరత లేకుండా చూడాలి

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా




దూదిగాం గ్రామంలో మంచినీటి ట్యాంకులను జిల్లా పరిషత్ సి ఈ ఓ శ్రీ వరదరాజన్ మెండోరా ఎంపీడీవో శ్రీమతి వనజ ఎంపీఓ సాయిలు గ్రామంలోని నీటి ట్యాంకులను పరిశీలించి గ్రామ ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలని వేసవి కాలంలో నీటి కొరత లేకుండా సకాలంలో ప్రజలకు నీరు అందించాలని నీటి ట్యాంకులను శుభ్రం పరచాలని గ్రామ పంచాయతీ అధికారులకు తెలుపడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ శ్రీనివాస్ భూమా రెడ్డి కరోబార్ నితీష్. అధికారుల వెంబడి ఉన్నారు

# ప్రజా వ్యతిరేక మోడీ ప్రభుత్వాన్ని, బీజేపీనీ ఓడించండి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ సోషల్ డెమొక్రటిక్ పురం (టిడిఎస్ఎఫ్) జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఎన్ ఆర్ భవన్ కోటగల్లిలో జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా టీ.డీ.ఎస్.ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ప్రొఫెసర్ వినాయక్ రెడ్డి, చైర్మన్ హైకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం కార్పొరేటు అనుకూల విధానాలు పాటిస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తుందన్నారు. విద్యా, వైద్య రంగాలను కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. గత పదేళ్లుగా దేశ సంపదను, ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేసిందన్నారు. నిరుద్యోగిత రేటు విపరీతంగా పెరిగిందన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ హామీగానే మిగిలిపోయిందన్నారు. మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్పొరేట్ సంస్థల లాభాలు గరిష్ట స్థాయికి చేరాయన్నారు. తద్వారా కార్పొరేట్ల ఆదాయం 30% వృద్ధి చెందగా, పేద మధ్యతరగతి ప్రజల ఆదాయం 11% పడిపోయిందన్నారు. బిజెపి ప్రభుత్వ హయాంలోనే ధరలు 30% నుంచి 56% శాతం వరకు పెరిగాయన్నారు. పెట్రోలు ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం పన్నుల వాటాను 243 శాతానికి పెంచిందన్నారు. 2023లో కార్పొరేట్లకు 2.14 లక్షల కోట్లు బ్యాంకు రుణాలను మాఫీ చేశారని ఆరోపించారు. మోడీ విధానాల వల్ల మధ్యతరగతి ప్రజల జీవితాలు అతుకుల బతుకులుగా మారాయన్నారు. ప్రస్తుతం దేశం మతతత్వ విద్వేష రాజకీయాలతో అట్టుడుకుతుందన్నారు. దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత విద్యార్థులు, యువత, కార్మికులు, రైతులపైనే ఉందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని, బీజేపీ పార్టీనీ పార్లమెంటు ఎన్నికల్లో ఓడించాలన్నారు. అందుకోసం ప్రజలను విద్యార్థులను యువతను కార్మికులను రైతాంగాన్ని చైతన్యం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అందులో భాగంగానే ఈనెల 27వ తేదీన జిల్లా కేంద్రంలోని ప్రగతినగర్ మున్నూరు కాపు సంఘం భవనంలో సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలు, ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, యువత, కార్మిక, కర్షకులు ఈ సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీఎస్ఎఫ్ రాష్ట్ర సమన్వయకర్త నైనాల గోవర్ధన్, కో కన్వీనర్లు ఎం. హన్మేష్, చలపతిరావు, జానకిరాములు, వామపక్ష పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు ఏ. పాపయ్య, ఎం. నరేందర్, ఎం. వెంకన్న, ఎం. సుధాకర్, ఎన్. దాసు, వై. ఓమయ్య, భూమయ్య, రాజన్న, సాయరెడ్డి, శివకుమార్, శివాజీ, రాజశేఖర్, మురళీ, రఘురాం, రాజేశ్వర్, అనిల్, రంజిత్, కిషన్, సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలుగా శ్రీమతి శుభ..

టైమ్స్ ఆఫ్ వార్త - మెండోరా



మెండోర మండల కేంద్రంలోని పోచంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలఇంచార్జీ శ్రీమతి శుభ పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పరిషత్ పాఠశాల మూపకల్ పాఠశాల ఉపాధ్యాయ బృందం శ్రీమతి శుభను శాలువతో ఘనముగా సన్మాంచినారు. ఈ సందర్భంగా శ్రీమతి శుభ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని విద్యార్థులను భావి భారత పౌరులుగ తీర్చిదిద్దుటయ్య నా లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుర్నాపల్లి అబ్బయ్య దర్గాలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు..





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



కుర్నపల్లి గ్రామ శివారులోగల అబ్బయ్య దర్గాలో హజ్రత్ సయ్యద్ హాబీబ్ షాహ్ 346వ జయంతిని పురస్క రించుకొని ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. దర్గా ముత్తవల్లీలు అబ్దుల్ రాజక్, మహమ్మద్ యునుస్, మహమ్మద్ హైమద్ హాజి, ఎమ్ డి ఏజాస్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 4గంటల నుండే దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దర్గా ఆవరణలో జెండాను ఆవిష్కరించారు.ఈసందర్భంగా స్థానిక నాయకులు మైనార్టీ నాయకులు లు మాట్లాడుతూ.... ప్రతి సంవత్సరం పవిత్ర రంజాన్ మాసంలో ఇక్కడ ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. 400 సంవత్సరాల క్రితమే ఇక్కడ దర్గా ఏర్పడిందని,దర్గా ఆవరణలో గల బావి నీళ్లతో స్నానం ఆచరించి దేవుణ్ణి దర్శించుకున్నట్లయితే సకల రోగాలు, పాపాలు తొలిగిపోయి సుఖశాంతులతో వర్ధిల్లుతారని భక్తుల ప్రగాఢ నమ్మకమన్నారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఉర్సు ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని అంతే కాకుండా ప్రతి శుక్ర ఆదివారాలలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకుంటారన్నారు. సాయంత్రం సందల్ (గంధం)షరీఫ్ ను గుర్రంపై గ్రామంలోని ప్రధాన విధుల గుండా ఉరేగిస్తూ దర్గా వద్దకు తీసుకువెళ్లారు.భక్తులకు ఇఫ్తార్ విందుతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఉర్సు ఉత్సవాలలో భాగంగా దర్గా వద్ద కవ్వాలి కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈకార్యక్రమంలో ఎండి ఎజాస్ ఎడపల్లి మండల్ మైనార్టీ జనరల్ సెక్రెటరీ, షేక్ అహ్మద్, షేక్ జామిల్, షేక్ షజిత్, ముత్తవలీ మొహమ్మద్ యునుస్ మొహమ్మద్ అబ్దుల్ రఫీ,షేక్ హైమధ్,షేక్ జమిల్ హైమద్,అబ్దుల్ లతీఫ్,షేక్ హైమద్ మాజీ సర్పంచ్ రవీందర్ గౌడ్ పరిగె సాయిలు,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్, హనుమంత్ రెడ్డి, మహేష్ గౌడ్, ఎస్ఐ వంశీ కృష్ణ, ముస్లిం మైనారిటీ సోదరులు,గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# ఏటి బావిలో పూడిక తీస్తున్న రైతులు

**టైమ్స్ ఆఫ్ వార్త – మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**

మహబూబాబాద్ జిల్లా చిన్నగూడూరు మండల కేంద్రంలోని ఆకేరు ఎండిపోవడంతో వేసవి మొదట్లోనే నీటి ఎద్దడిని ఎదుర్కొంటున్న చిన్నగూడూరు పరిసర ప్రాంతాల రైతుల బాధలు వర్ణతీతమని చెప్పక తప్పదు.. వరి మడిని నీటితో తడపటానికి నానా తంటాలు పడుతున్నారు. ఎంతో కష్టపడి ఏటి లోని బావి పూడిక తీసినా ఒక గంట వరకు కూడా ఒక వరి మడి తడవటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ పాలనలో ఆటోమేటిక్ స్టార్టర్ పెట్టి ఇంటివద్ద పడుకొన్నా ఎకరాలకు ఎకరాలు సమృద్ధిగా పారేదని మే నెలలో సైతం ఆకేరు పొంగిపొర్లిందని రైతులు గుర్తు చేశారు. ప్రస్తుత పాలకులకు పలుమార్లు విన్నవించుకున్న పలు పత్రికల్లో నీరు లేక అడుగంటి ఇసుకదిబ్బలతో దర్శనమిస్తున్న ఆకేరుపై కథనాలు వచ్చిన స్పందన లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆకేరు లోకి నీటిని విడుదల చేసి ఆరిపోతున్న వరిమడి కొసప్రాణాలు కాపాడాలని





చిన్నగూడు పరిసర రైతులు కన్నీటితో వేడుకుంటున్నారు.

## రోటరీ క్లబ్ జేమ్స్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం



**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**

రోటరీ క్లబ్ ఆఫ్ జేమ్స్ నిజామాబాద్ ఆధ్వర్యంలో నగరంలోని బాలికల ప్రభుత్వ పాఠశాల కోటగలల్లిలో విద్యార్థినిలకు ఉచిత డెంటల్ క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపుకు ముఖ్యఅతిథిగా ప్రముఖ డెంటిస్ట్ డాక్టర్ వినోద్ పవార్ హాజరై విద్యార్థులకు దంత పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రోజుకు రెండుసార్లు దంతాలు శుభ్రం చేసుకోవాలని, భోజనానంతరం నోరు పుక్కిలించాలని, పాలు తాగాలని, ప్రతి 6 నెలలకు ఒకసారి దంత పరీక్షలు చేయించుకోవాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. దంత వైద్య పరీక్షల అనంతరం విద్యార్థులందరికీ డెంటల్ స్క్రీనింగ్ నిర్వహించి అవసరమైన వారికి మందుల చీటీలు అందజేశారు. దంత పరిరక్షణ గురించి విద్యార్థినిలకు పలు మార్గదర్శకాలు అందించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ జేమ్స్ ప్రాజెక్టు చైర్మన్ కోటగిరి చంద్రశేఖర్, పాఠశాల హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువతిని మోసం చేసిన కేసులో ఎంపీఓ అరెస్ట్

### జిల్లా జైలుకు తరలింపు..

**టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి**

నిజామాబాద్ రూరల్ మండలంలోని ఓగ్రామానికి చెందిన పంచాయతీ సెక్రటరీని పెళ్ళి చేసుకుంటానని నమ్మబలికి ఆమెను మోసం చేసిన ఘటనలో ఎడపల్లి మండల ఎంపీఓ సుభాష్ చంద్రబోస్ ను నిజామాబాదు 4వ టౌన్ పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు.వివరాలిలా ఉన్నాయి... ప్రస్తుతం ఎడపల్లి మండల ఎంపీవో గా పనిచేస్తున్న సుభాష్ చంద్రబోస్ గతంలో నిజామాబాదు రూరల్ మండలంలో పనిచేస్తున్న సమయంలో రూరల్ మండలంలోని ఓ గ్రామ సెక్రటరీ పనిచేస్తున్న ఓ యువతిని ప్రేమ, పెళ్ళి పేరుతో వలలో వేసుకొన్నాడు. ఆమెను శారీరకంగా వాడుకొని ఆ యువతి పెళ్ళి చేసుకోమనగానే మొఖం చాటేసాడు.తాను ఆయువతీని పెళ్ళి చేసుకోను అని చెప్పడంతో గత నెల 27న ఆ యువతి నిజామాబాదు 4వ టౌన్ లో ఎంపీవో పై పిర్యాదు చేసింది. బాధితురాలి పిర్యాదు మేరకు పలు సెక్షన్లపై కేసు నమోదు చేసిన 4వ టౌన్ పోలీసులు ఈ నెల 6న నిందితుడు సుభాష్ చంద్రబోస్ ను అరెస్ట్ చేసి జిల్లా జైలుకు పంపారు.

## ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**




నిజామాబాద్ నగరంలో ఉన్న డైట్ కళాశాలలో ఉర్దూ మీడియం కి సంబంధించిన డిప్యూటేషన్ లో ఉన్న ఉపాధ్యాయులను యధావిధిగా విధులను కొనసాస్తూ అదే తరుణంలో రెగ్యులర్ ఫ్యాకల్టీని నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పిడిఎస్యు నగర కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరెట్ ఏవో కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర అధ్యక్షులు ఎస్కే అశుర్ మాట్లాడుతూ.., నగరంలోని ప్రభుత్వ డైట్ కళాశాలలో సరిపడా ఉర్దూ మీడియంకు సంబంధించినటువంటి ఫ్యాకల్టీ లేకపోవడం బాధాకరమన్నారు. గతంలో రెగ్యులర్ ఫ్యాకల్టీ సబ్జెక్టుల వారీగా అందరూ ఉండేవారని, వారు రిటైర్డ్ అయిన తర్వాత ఒక్క ఫ్యాకల్టీని కూడా ప్రభుత్వం నియమించలేదన్నారు. దీనితో చాత్రోపాధ్యాయులకు అకాడమిక్ పరంగా తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అకాడమీక్ సంవత్సరం ముగుస్తున్న సందర్భంగా తక్కువ సమయంలో ఎక్కువ సిలబస్ పూర్తి చేయడానికి ఇప్పుడు ఉన్న ఉపాధ్యాయులు ఇబ్బంది, ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు. ఫైనల్ ఇయర్ లో ఉన్న విద్యార్థులకు సిలబస్ పూర్తికాకపోవడంతో టెట్, డీఎస్సీ నోటిఫికేషన్ వచ్చిన తరుణంలో విద్యార్థులు అయోమయంగా ఉన్నారన్నారు. డైట్ కళాశాలలో మే నెలలో కూడా తరగతులు జరిగే అవకాశం ఉందని, అదేవిధంగా జూన్ మొదటి వారంలో పాఠశాలలు ప్రారంభమయ్యే అవకాశం ఉందన్నారు. దానితో చాత్రోపధ్యాయులకు సిలబస్ పూర్తి కావడం కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందన్నారు. ప్రభుత్వం స్పందించి డిపుటేషన్ లో ఉన్న ఉపాధ్యాయులను కొనసాగిస్తూ, అదే తరుణంలో రెగ్యులర్ ఫ్యాకల్టీని వెంటనే నియమించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు డైట్ కళాశాల అధ్యక్షుడు తరుణ్, కళాశాల నాయకులు భోజన్న, సుకుమార్, కతిజ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న పివిఆర్

**టైమ్స్ ఆఫ్ వార్త – మాక్లూర్**



మాక్లూర్ కేంద్రములో గ్రామ కాంగ్రేస్ నాయకులు, పవిత్ర రంజాన్ ఉపవాసాల సందర్భముగా, మైనార్టీ సోదరులకు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో, ఆర్మూర్ నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భముగా అయనతోపాటు కాంగ్రేస్ నాయకులు మైనార్టీ సోదరి సోదరులకు ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మరియు రంజాన్ పండుగ అంటే క్రమశిక్షణ, దాతృత్వం,ధాత్మిక చింతనని అన్నారు.ఈ పవిత్రపండుగ మానవుల్లో ప్రేమ అనురాగాలను మంచి విలులను ఒకరిపై ఒకరికి ప్రేమను కలిగిస్తుందని అన్నారు. కార్యాక్రమములో బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు. ప్రాథమిక వ్యవసాయ సహాకార సంఘం అధ్యక్షులు బూరోళ్ల అశోక్,విడిసి అధ్యక్షులు కమ్మరి నరేందర్ మాజీ సర్పంచ్ అన్నబోయిని రాజేందర్(రాజు ) సీనియర్ నాయకులు మర్ల కిషన్, వడ్లభూమన్న, బ్యాగరి రాజు.మామూళ్ళ శ్రీనివాస్, జంగం స్వామి,మీడియా ఇంచార్జ్ జైల్ సింగ్,యువనాయకులు సూరినిడ అనీల్ కుమార్, రవి గౌడ్, పరచూరి రాముడు,మైనార్టీ పెద్దలు, అబ్దుల్ రహెమాన్, లాయక్ అలీ, ఖాజామియా, హలీం, బైంసా పాషా, ఆరిఫ్, తాజు, రంజాన్, ఇమ్రాన్, బొంబాయి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



నిజామాబాద్ జిల్లాలోని ఎర్రగడ్డ మండలంలోని పలువురు టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎరగట్ల మండల జడ్పీటీసీ గుల్లే రాజేశ్వర్, భారత రాష్ట్ర సమితి మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సున్నపు అంజయ్య, ధమ్మనోళ్ళ శ్రీను, అన్వర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బాల్కొండ మాజీ ఎమ్మెల్యే ఈరవత్రి అనిల్, మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో భోదన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి చేతులమీదుగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ గెలుపుకోసం కష్ట పడి పనిచేయలని కోరారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ బ్లాక్ అధ్యక్షులు ఆడేం గంగా ప్రసాద్, డీసీసీ డెలిగేట్ జీవన్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ పెద్దిరెడ్డి రవి, బాల్కొండ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్, వేల్పూర్ మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, మెండోరా మండల అధ్యక్షుడు ముత్యం రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ శ్రీను, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, యూత్ నాయకులు రొక్కెడ సంజీవ్, గణేష్, జుంగల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాదాసు స్వామి యాదవ్

**టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ**



భారతీయ జనతా పార్టీ ఓబిసి మోర్చా తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మాదాసు స్వామి యాదవ్ రెండవసారి నియమితులయ్యారు. నూతనంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్ర ఓబిసి మోర్చా కమిటీలో అధికార ప్రతినిధిగా స్వామి యాదవ్ ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా స్వామి యాదవ్ మాట్లాడుతూ ఓబీసీ మోర్చా విభాగం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పార్టీని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు మరియు నరేంద్ర మోడీ ప్రభుత్వము ఓబీసీల కోసం తీసుకువచ్చిన పథకాలు ప్రజల్లోకి చేర్చడంలో శక్తి వంచన లేకుండా కృషి చేసినందుకు తన సేవలను గుర్తించి మరొకసారి రాష్ట్ర అధికార ప్రతినిధిగా తనకు ఇచ్చిన ఈ బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తానని శక్తి వంచన లేకుండా మూడవసారి నరేంద్ర మోడీ ప్రభుత్వ స్థాపనే లక్ష్యంగా పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మరొకసారి రాష్ట్ర అధికార ప్రతినిధిగా అవకాశం కల్పించిన ఓబీసీ మోర్చా జాతి అధ్యక్షులు డాక్టర్ కె లక్ష్మణ్ కు మాజీ శాసనసభ పక్ష నేత ఎండల లక్ష్మీనారాయణకు, ఓబిసి మోర్చా రాష్ట్ర అధ్యక్షుకు ఆనంద్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా తోబుట్టుల దినోత్సవ వేడుకలు

**టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్**

మండలంలోని కాచాపూర్ గ్రామంలో తోబుట్టుల దినోత్సవాని ఘనంగా నిర్వహించారు. అంతర్జాతీయ తోబుట్టుల దినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామానికి చెందిన వైద్య సంపత్ కుమార్ తన నివాసంలో అక్కచెల్లెళ్ల ఆశీర్వాదం తీసుకున్నారు. ఎప్పటికీ మీ ఆశీస్సులు తమకు ఉండాలని ఈ సందర్భంగా వారిని వేడుకున్నారు. తోబుట్టులకు ఆయనకానుకలు సమర్పించారు.



## తిరుమలప్రగడ అనురాధ కిషన్ రావుకి పితృ యోగం

### పార్థివ దేహానికి పూలవమాల వేసి నివాళ్లు అర్పించిన దామోదర్ రెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త – సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

తుంగతుర్తి నియోజకవర్గం, సూర్యాపేట జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల ప్రగడ, అనురాధ కిషన్ రావు తండ్రి గారైన రాపోలు నర్సయ్య గారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మాజీ మంత్రి, వర్యులు,సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ రాంరెడ్డి దామోదర్ రెడ్డి గారు, ఏఐసీసీ సభ్యులు, రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి గారు,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి, గారు,పిసిసి సభ్యులు గుడిపాటి నర్సయ్య గారు,కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరయ్యారు.

## కంటి వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వద్దు

**టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్**



కంటి వ్యాధుల పట్ల విద్యార్థులు నిర్లక్ష్యం చేయవద్దని ప్రముఖ కంటి వైద్యులు రవీందర్ చెప్పారు. మండల కేంద్రంలో గల కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురికి కావాల్సిన ఐ డ్రాప్స్ ను అందజేశా రు. అనంతరం మాట్లాడుతూ కండ్లను జాగ్రత్తగాచూ సుకోవాలని తెలిపారు. ఏమైనా ఇబ్బందులు వస్తే వెంటనే వైద్యులకు చూపించాలని తెలిపారు. మండల వైద్యాధికారి హరీష్ ఉన్నారు.

## విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి



**టైమ్స్ ఆఫ్ వార్త–బిక్కనూర్**

విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, మానసిక వైద్యాన్ని పనులు డాక్టర్ రమణ చెప్పారు. స్థానిక గురుకుల జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జ్ వైస్ ప్రిన్సిపాల్ సాయన్న, జిల్లా మానసిక ఆరోగ్య సామాజిక కార్యకర్త డాక్టర్ వంగ రాహుల్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (11-04-24)F_times of varha main (13-2).qxd 4/11/2024 6:06 AM Page 7





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
11-04-2024



## పెదమల్లారెడ్డి గ్రామంలో ఎడ్ల బండ్ల ప్రదర్శ న

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఉగాది పర్వదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీక్రోది నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని పలు దేవాలయాలలో ప్రజలు పెద్ద ఎత్తున పూజలు నిర్వహించారు. గ్రామంలో కుల సంఘం ఆధ్వర్యంలో ఎడ్లబండను అలంకరించారు. గ్రామంలో గ్రామ దేవతల చుట్టూ ఊరేగించారు. ఎడ్లబండ్ల ఊరేగింపును కనులారా తిలకించారు. అన్ని వర్గ ప్రజలు ఆనంద ఉత్సవాల మధ్య ఉగాది పండుగను జరుపుతున్నారు. గ్రామంలో పురోహితులు పంచాంగ శ్రవణం నిర్వహించారు. 12 రాశుల వారి వివరాలను ప్రజలకు తెలియజేశారు. ఏడాది వర్షాలు అధికంగా వస్తాయా అని పూజారులు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల మేలు జరుగుతుందని చెప్పారు. హనుమాన్ఆలయం వద్ద గ్రామ చెందిన కుల సంఘ సభ్యులు ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహించారు. ఆలయం చుట్టూ ఎడ్ల బండ్లను ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద మనుషులు సత్తురి రాజేష్, జంద్రురవి, ఏరువా ధనరాజ్, నాలికె రాకేష్, జంద్రు ఎల్లం, జంద్రు బాలరాజు, సత్తురి సిద్ధ రాములు, బాబి, బొజ్జ చింటూ, జంద్ర్ స్వామి, బొజ్జ గణేష్, నాలికే ప్రశాంత్, సత్తూరి శ్రీకాంత్, సత్తు రిభూపతి, వంగూరి సాయి చరణ్, చంద్రన్న శ్రీనివాస్, సత్తూరి ఎల్లం, ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## బాధితుడికి ఎల్ఒసి చెక్కు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



బిక్కనూరు మండలలో ని రామేశ్వర్ పల్లి కి చెందిన నాగార్తి నర్సారెడ్డికి ఆపరేషన్ నిమిత్తమై ప్రభుత్వం తరఫున మంజూరైన రూ 1.80 లక్షల ఎల్ఓసి చెక్కును డిసిసి ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏనుగు శ్రీనివాసరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఏలేటి రమేష్ రెడ్డి, వినోద్ గౌడ్, బాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బ్రోకర్లను నమ్మకండి సమస్యలుంటే నా వద్దకు రండి

**జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - పిచ్కుంద



సమస్యలు ఏదైనా ఉంటే నేరుగా నాతోనే కలవాలని బ్రోకర్ల ద్వారా రావద్దని జుక్కల్ శాసన సభ్యులు తోట లక్ష్మీకాంతరావు అన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్యకర్తనే పార్టీకి ముఖ్యమని పనిచేసిన కార్యకర్తని తప్పకుండా గుర్తించి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు అధైర్య పడవలసిన అవసరం లేదు సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధి తో ముందుకు సాగుతూ కార్యకర్తల సమన్వయంతో కాంగ్రెస్‌కి పూర్వవైభవం తీసుకురావడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి ఇష్టంతో పనిచేయాలని ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకుంటే అభివృద్ధి సాధించుకోవడానికి అవకాశం ఉంటుందని ఆయన కార్యకర్తలను కోరారు,

## బైక్ ర్యాలీ నిర్వహించిన బిజెపి శ్రేణులు

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కునూరు



మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీ కి తరలి వెళ్లారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ఏర్పాటు చేశారు. దీంతో గ్రామానికి చెందిన పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున జిల్లా కేంద్రానికి పలు వాహనాలపై తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు ప్రధాని మోడీ నరేంద్ర మోడీకి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షుడు పంగ సంజీవరెడ్డి, గోలిపర్తిరాజేందర్, ముదాం శ్రీనివాస్, మెట్టు బాబు, రాచకొండనగేష్, తదితరులు ర్యాలీలో పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి రాజకీయ వ్యూహంలో

# కోమటిరెడ్డి బ్రదర్స్ చిక్కుకుంటారా?

- వినూత్న అగ్ర నాయకుల నివాసాల పలకరింపులు, రాజకీయ సమీక్షలు ఫలప్రదం అయ్యేనా?
- భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని కోమటిరెడ్డి బ్రదర్స్ గెలిపించుకుంటారా?
- ఉమ్మడి నల్గొండ జిల్లా నాయకులతో చామల పలకరింపులు శాలువ సన్మానాలు ఎన్నికల్లో అనుకూలిస్తాయా?
- ఎండమావులైన బడుగు బహుజనులు మైనార్టీల రాజకీయాలు మరో మారు పారాచూట్ కాంగ్రెస్ నాయకుడికి పట్టం కట్టుతారా?
- 18,01,319 ఓటర్లు ఎవరి వైపు మొగ్గెనో వేచి చూడాల్సిందే?

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి













నేటి రాజకీయాలను ఒక సామాజిక వర్గం ఆదిపత్యం చెలాయిస్తున్న దన్నది నగ్నసత్యం. ఆ వర్గం అగ్రనాయకత్వం సమాజంలో వారి మధ్య విభేదాలు, శత్రుత్వం ఉన్నట్లు నటిస్తున్నట్లు కనిపించిన, అధికార ఆధిపత్య రాజకీయాలను మాత్రం బడుగు బలహీన మైనార్టీ వర్గాలవారి చేతుల్లో రాకుండా వ్యూహ రచనలు చేస్తూ విజయం సాధిస్తారన్నది నగ్న సత్యం అని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల సమయాల్లో ఈ వర్గాల నాయకులు చుక్క, ముక్క, బుక్క,నోటులతో తృప్తి పడుతుంటారన్న భావన కల్పించి, వారిలో వారికి నమ్మకం లేకుండా చేసి ఆదిపత్య వర్గాలకే భర్త పలికే విధంగా వ్యూహరచన చేసి అధికారం చలాంచటం కొన్ని దశాబ్దాలుగా పరిపాటైన విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో త్వరలో జరగబోవు పార్లమెంటు ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో విజయాలు సాధించిన తరహాలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అత్యధిక పార్లమెంట్ స్థానాలను, కైవసం చేసుకోవడమే గాక తనదైన మార్కు రాజకీయాలను రాష్ట్ర ప్రజలకు చూపించాలని శతవిధాల కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో హైదరాబాద్ కు పాల్గొన్న ఉమ్మడి నల్గొండ జిల్లాలో కోమటిరెడ్డి బ్రదర్స్ తో కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్ర నేతలు ఉన్న జిల్లా ఉమ్మడి నల్గొండ జిల్లా. గత నాలుగు దశాబ్దాలుగా కోమటిరెడ్డి బ్రదర్స్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానారెడ్డి, ఉత్తమ కుమార్ రెడ్డి, ఆర్ దామోదర్ రెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీలో మరెందరో నాయకులు అధిపత్యం చెలాయించేవారాన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గత దశాబ్దం పాటు అధికారాన్ని దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలో తెచ్చిన విషయం తెలిసిందే. అప్పుడే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో సీఎం, టిపిసిసి రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి నల్గొండ జిల్లాలో తనదైన శైలిలో రాజకీయవ్యూ హరచన చేస్తూ తన అభ్యర్థులను రంగంలో దించిన విషయం తెలిసిందే. ముఖ్యంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కోమటిరెడ్డి బ్రదర్స్ రాజకీయంగా పట్టు సాధించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తనవారిని రంగంలో దించాలని చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా అతని తమ్ముడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి పార్లమెంట్ బరిలో బీసీ అభ్యర్థిని దింపితే గెలిపించుకుంటానని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మనసు మార్చుకొని తన భార్యను అభ్యర్థిగా ప్రకటించాలని చేస్తున్న ప్రయత్నాలలో భాగంగా రాష్ట్ర సీఎం తనదైన శైలిలో భువనగిరి సెగ్మెంట్లోని మెజార్టీ ఎమ్మెల్యేలతో తన వ్యక్తి అయిన సామల కిరణ్ కుమార్ రెడ్డి అభ్యర్థిత్వని సమర్థిస్తూ లేఖలు తెప్పించుకొని ఎఐసిసి ద్వారా చమల్ కిరణ్ కుమార్ రెడ్డి పేరును భువనగిరి అభ్యర్థిగా ప్రకటిం పచేసుకున్నారు. తదనంతరం చామల ఉమ్మడి నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ తమ వర్గానికి చెందిన అగ్ర నాయకులను కలుస్తూ దిగిన ఫోటోలను వాట్సాప్ లో ప్రచారం చేసుకుంటూ ప్రజలకు పరిచయం కావడం కోసం ప్రయత్నాలు జరిపారు, కానీ తనదైన శైలిలో భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్ లోని ఏడు నియోజకవర్గాలలో పరిచయ కార్యక్రమాలు చేపట్టడంలో విఫలమైనట్లు రాజకీయ పరిశీలకు భావిస్తున్న తరుణాన కోమటిరెడ్డి బ్రదర్స్ ఆవశ్యకతను తెలుసుకున్న రాష్ట్రం ముఖ్యమంత్రి, టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వినూత్న రాజకీయాలకు శ్రీకారం చుట్టారు. అందరినీ ఆశ్చర్యపరుస్తూ ముఖ్యమంత్రి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి నివాసానికి చేరుకొని భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లో కాంగ్రెస్ అభ్యర్థి సామర్ల కిరణ్ కుమార్ రెడ్డి గెలిపించేందుకు విస్తృతస్థాయిలో సమావేశం నిర్వహించి ఆశ్చర్యపరిచారు. ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, మందుల సామెల్, మాల్ రెడ్డి రంగారెడ్డి, తెరాస ముఖ్య నాయకులతో సమావేశమై అభ్యర్థి విజయం కోసం విస్తృతస్థాయిలో చర్చించినట్లు సమాచారం. ఇందులో భాగంగానే ఈనెల 21న చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ దాఖలు చేయడం, అనంతరం ముఖ్యమంత్రి బహిరంగ సభ నిర్వహించేందుకు నిర్ణయించినట్లు సమాచారం. భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లో కలిగి ఉన్న 18,01,319 ఓట్లలో అత్యధిక శాతం గొల్ల కురుమ, గౌడ్, హరిజన గిరిజన, మైనార్టీ ఓటర్లు కలిగి ఉంటారు, అందులో పురుష ఓటర్ లతో సమానంగా మహిళా ఓటర్లు కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల జరిగినఅసెంబ్లీ ఎన్నికల్లోకూడ టి పి సి సి అధ్యక్షుని హోదాలో అప్పట్లో ఎనుముల రేవంత్ రెడ్డి తనదైన శైలిలో అందరి అంచనాలను తలకిందుల చేస్తూ తన అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డిని బరిలో దింపి కాంగ్రెస్ హవాలో విజయం సాధించగా ఇప్పుడు కూడా తన అభ్యర్థి చమల కిరణ్ కుమార్ రెడ్డిని వ్యూహాత్మకంగా రంగులో దింపిన విషయం తెలిసింది.

ఈ క్రమంలో భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్లో ఎన్బైదు శాతం కలిగిన బడుగు బలహీన బహుజన మైనార్టీ ఓటర్లు గద దశాబ్ద కాలంగా కోమటిరెడ్డి బ్రదర్స్ ను ఈ ప్రాంతం నుండి ఎంపీలుగా, ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా విజయాలను సాధించి పెడుతూ వారికి దగ్గరైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జరగబోయే ఎన్నికల్లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి భువనగిరి సెగ్మెంట్ లోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో ముమ్మరంగా ప్రచారం చేసి కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించేందుకు కృషి చేస్తారా? వేచి చూడాల్సిందే అని రాజకీయ పరిశీలకు భావిస్తున్నారు.

## కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి : బిఆర్ఎస్

టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్



కాంగ్రెస్ నాయకులు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ నాయకులు సూచించారు. మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు భూమిరెడ్డి, మహేందర్ రెడ్డి, మల్లేశం, వైస్ ఎంపీపీయాదగిరి, మాజీ సర్పంచ్ తునికి వేణు,ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు సాయి రెడ్డి, ఎంపిటిసి సభ్యుడు కోడూరు సాయా గౌడ్ మాట్లాడుతూ.. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీమ్ రెడ్డి అడ్డు అదుపు లేకుండా మాట్లాడడం సరికాదన్నారు. మాజీ ఎమ్మెల్యే పై అంకిత వ్యాఖ్యలు చేసే నైతిక హక్కు లేదన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మద్యం ప్రియులకు అడ్డగా పెద్ద మల్లారెడ్డి పెద్ద చెరువు తూము



టైమ్స్ ఆఫ్ వార్త -బిక్కనూర్

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో మద్యం ప్రియులకు పెద్ద చెరువు కట్ట అడ్డంగా మారింది. గ్రామంలో గల వైన్స్ మద్యం కొనుగోలు చేసి మద్యం ప్రియులకు చెరువు వద్దకు వెళ్లి బహిరంగ మద్యం సేవిస్తున్నారు. అంతేకాకుండా మద్యం సీసాలను ధ్వంసం చేసి చెరువులో వేస్తున్నారు. దీంతో అక్కడి ప్రాంతం అశుభ్రతంగా మారుతుంది. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇటీవల గ్రామంలో కొత్తగా వైన్స్‌ను ఏర్పాటు చేయడం వల్ల చాలామంది మద్యం ప్రియులు బహిరంగ ప్రదేశాలలో సేవిస్తున్నారని తెలిపారు. ఇట్టి విషయంలో పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘోర ప్రమాదం.. అయిదుగురు మృతి

తమిళనాడులో బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. విరుధ్ నగర్-మధురై జాతీయ రహదారిపై అతివేగంతో దూసుకొచ్చిన కారు తొలుత ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టి అదుపుతప్పింది. అనంతరం ఎడమ వైపున్న డివైడర్‌ను బలంగా ఢీకొట్టి గాల్లో పల్టీలు కొట్టింది. ఈ ఘటనలో అయిదుగురు అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. వీరిలో నలుగురు ఒకే కుటుంబానికి చెందినవారు. వీరంతా మధురైలోని విల్లుపురానికి చెందినవారుగా గుర్తించారు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
11-04-2024


## పనిచేసిన కాంగ్రెస్ కార్యకర్తలకు గుర్తింపు



### వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ

టైమ్స్ ఆఫ్ వార్త - బిచ్కుంద

పార్టీకి మూలం కార్యకర్తలేనని కార్యకర్తలని ప్రత్యేక గుర్తింపు ఉంటుందని తెలంగాణలో ఏ పథకం అమలు చేయాలన్న ఇందిరమ్మ కమిటీ ద్వారా కార్యకర్తలు గుర్తించిన వారికి పథకాలు అందించడం జరుగుతుందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర నరసింహ అన్నారు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ సురేష్ సెట్ కార్ తరపున జుక్కల్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలు కోరుకున్నారని అందుకే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అధికారులకు వచ్చిందని ఆరు పథకాలతో కాంగ్రెస్ ప్రజల ముందు ఉంచగా దాంట్లో ఐదు పూర్తి చేశామని రైతు రుణమాఫీ ఈ కమిటీ వేశామని ఆయన అన్నారు సాగునీరు ఏర్పాటు చేయుటలో వారస ప్రభుత్వం నిర్లక్ష్య వహించిందని తొందరలోనే లేండి ప్రాజెక్టు నాగమడుగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు ప్రభుత్వ దావాఖానాలలో వైద్య సిబ్బందిని పూర్తి చేస్తామని ఆయన అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలని అభివృద్ధి సాధించుకోవడంలో ముందుంటామని కార్యకర్తలు ఎక్కువ కృషి చేయాలని పిలుపునిచ్చారు జుక్కల్ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీతో ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ జుక్కల్ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతరావు నారాయణఖేడ్ శాసనసభ్యులు సంజీవరెడ్డి వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్వరలో ఇందిరమ్మ కమిటీలు..

మొదటి పేజీ తరువాయి)..

### 17 నియోజవర్గాలకు హాజరవుతా: రేవంత్



రాష్ట్రంలోని 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో తమ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమానికి హాజరవుతానని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. అదే రోజు ఆయా నియోజకవర్గాల్లో బహిరంగ సభ ఏర్పాటు చేస్తామన్నారు. ఈనెల 21న భువనగిరి అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి హాజరు కానున్నట్టు తెలిపారు.

### నేడు ఢిల్లీకి రేవంత్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్లనున్నారు. 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో 14 సీట్లకు ఇప్పటికే అభ్యర్థులను ప్రకటించిన అధిష్టానం మరో మూడు సీట్లను పెండింగ్‌లో ఉంచింది. ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్ అభ్యర్థులపై అధిష్టానం తో సీఎం చర్చించనున్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువా రం ఉదయం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసానికి సీఎం వెళ్లనున్నారు. అక్కడి నుంచి నేరుగా రేవంత్ ఢిల్లీకి బయలుదేరనున్నారు.

## రాముడి పేరుతో రాజకీయం చేసే బీజేపీని తరిమేద్దాం..

మొదటి పేజీ తరువాయి)..

మాట్లాడుతూ.. బీజేపీ, కాంగ్రెస్ మ్యాచ్ ఫిక్సింగ్‌లో ఉన్నాయని, దీనిని ప్రజలు గమనించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ.. హుజురాబాద్‌లో చెల్లని రూపాయి మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుందని ప్రశ్నించారు. 20 ఏండ్లు ఎమ్మెల్యేగా ఉండి హుజురాబాద్‌ను ఈటల అభివృద్ధి చేసింది లేదన్నారు. ఒక్కరోజు కూడా బొట్టు పెట్టని ఈటల నేడు హిందూత్వం గురించి మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి బీజేపీతో కుమ్మక్కై కావాలనే మల్కాజిగిరిలో కాంగ్రెస్ నుంచి డమ్మీ అభ్యర్థిని నిలబెట్టారని ఆరోపించారు.



# ఆఖరి బంతికి గుజరాత్ గెలుపు

### ఉత్కంఠ పోరులో టైటాన్స్ పైచేయి.. రాజస్థాన్ రాయల్స్‌కు తొలి ఓటమి.. శాంసన్, పరాగ్ ఇన్నింగ్స్ వృథా



ఐపీఎల్-17లో వరుసగా నాలుగు మ్యాచ్‌లు గెలిచిన రాజస్తాన్ రాయల్స్‌కు గుజరాత్ తొలి షాక్ ఇచ్చింది. జైపూర్‌లోని సవాయ్‌మాన్‌సింగ్ స్టేడియం వేదికగా జరిగిన మ్యాచ్‌లో 3 వికెట్ల తేడాతో రాయల్స్‌ను ఓడించింది. పలుమార్లు వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి ముందు బ్యాటింగ్ చేసిన రాజస్తాన్.. రియాన్ పరాగ్ (48 బంతుల్లో 76, 3 ఫోర్లు, 5 సిక్సర్లు), కెప్టెన్ సంజూ శాంసన్ (38 బంతుల్లో 68 నాటౌట్, 7 ఫోర్లు, 2 సిక్సర్లు) సమయోచిత ఇన్నింగ్స్‌లతో రాణించడంతో నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి 196 పరుగులు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో గుజరాత్.. 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఆ జట్టు సారథి శుభ్‌మన్ గిల్ (44 బంతుల్లో 72, 6 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధ సెంచరీతో పోరాడగా సాయి సుదర్శన్ (29 బంతుల్లో 35, 3 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించాడు. ఆఖర్లో రాహుల్ తెవాటియా (11 బంతుల్లో 22, 3 ఫోర్లు), రషీద్ ఖాన్ (11 బంతుల్లో 24 నాటౌట్, 4 ఫోర్లు) లు అద్వితీయ పోరాడటంతో గుజరాత్ గెలుపుబాట పట్టింది. రషీద్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

### శాంసన్-పరాగ్ షో..

రాజస్తాన్ ఇన్నింగ్స్ నెమ్మదిగానే మొదలైంది. ఈ సీజన్‌లో వరుసగా విఫలమవుతున్న యశస్వీ జైస్వాల్ (19 బంతుల్లో 24, 5 ఫోర్లు) టచ్‌లోకి వచ్చినట్టే కనిపించినా ఉమేశ్ యాదవ్ బౌలింగ్‌లో వికెట్ కీపర్ మాథ్యూ వేడ్ సూపర్ క్యాచ్ పట్టడంతో వెనుదిరిగాడు. ఆర్సీబీతో గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన బట్లర్ (8) మరోసారి రషీద్ స్పిన్ మాయాజాలానికి తలవంచక తప్పలేదు. ఓపెనర్లు నిష్క్రమించాక వచ్చిన శాంసన్, రియాన్ పరాగ్.. క్రీజులో కుదురుకునేదాకా బంతికోపరుగు అన్నట్టుగానే ఆడారు. కానీ 12వ ఓవర్ నుంచి ఇద్దరూ గేర్ మార్చారు. నూర్ అహ్మద్ వేసిన ఆ ఓవర్లో రెండు సిక్సర్లు బాదిన పరాగ్.. మోహిత్ శర్మ వేసిన తర్వాతి ఓవర్లో మరో సిక్సర్ కొట్టి 34 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తిచేసుకున్నాడు. 15వ ఓవర్లో శాంసన్.. స్పెన్సర్ జాన్సన్‌ను లక్ష్యంగా చేసుకుని రెండు ఫోర్లు, సిక్సర్‌తో స్కోరుబోర్డు వేగాన్ని పెంచాడు. మోహిత్ వేసిన 17వ ఓవర్లో ఆఖరి బంతికి లాంగాన్ దిశగా బౌండరీతో అతడూ ఈ సీజన్‌లో మూడో అర్ధ శతకం పూర్తిచేసుకున్నాడు. 78 బంతుల్లో 130 పరుగులు జోడించిన ఈ జోడీని మోహిత్ శర్మ విడదీశాడు. 8 ఓవర్లకు 52/2గా ఉన్న రాజస్తాన్ స్కోరు 20 ఓవర్లకు 196/3గా ముగిసిందంటే అది ఈ ఇద్దరి చలవే.

### కూల్చిన కుల్‌దీప్..

భారీ ఛేదనలో గుజరాత్‌కు శుభారంభమే దక్కినా ఓపెనర్లు ధాటిగా ఆడలేకపోయారు. రాజస్తాన్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో గుజరాత్ స్కోరు వేగం పుంజుకోలేదు. 8.2 ఓవర్లలో 64 పరుగులు జోడించిన ఈ జోడీని కుల్‌దీప్ సేన్ విడదీశాడు. 2 ఓవర్ల వ్యవధిలో అతడు మూడు కీలక వికెట్లు పడగొట్టి గుజరాత్‌ను ఒత్తిడిలోకి నెట్టాడు. సాయి సుదర్శన్‌ను వికెట్ల ముందు దొరకబుచ్చుకున్న కుల్‌దీప్.. వేడ్, అభినవ్‌ను ఒకే ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేశాడు. విజయ్ శంకర్ (16)ను చాహల్ బలిగొన్నాడు. క్రీజులోకి వచ్చినోళ్లు వచ్చినట్టే సహచర ఆటగాళ్లు వెనుదిరుగుతున్నా పట్టుదలతో ఆడిన గిల్ 35 బంతుల్లో ఫిఫ్టీ పూర్తిచేశాడు. ఆఖరి 5 ఓవర్లలో ఆ జట్టు విజయానికి 73 పరుగులు అవసరం కాగా.. చాహల్.. గిల్‌ను బోల్తా కొట్టించాడు. షారుక్ ఖాన్ (14)ను అవేశ్ ఖాన్ ఎల్బీగా వెనక్కిపంపాడు. కానీ తెవాటియా, రషీద్ ఆఖర్లో అద్భుతంగా పోరాడారు. కుల్‌దీప్ 19వ ఓవర్లో ఈ ఇద్దరూ 20 పరుగులు రాబట్టారు. చివరి ఆరు బంతుల్లో గుజరాత్ విజయానికి 15 పరుగులు అవసరం కాగా గత రెండు మ్యాచ్‌లలో రాజస్తాన్‌ను గెలిపించిన అవేశ్ ఖాన్.. ఈసారి విఫలమయ్యాడు. రషీద్ ఖాన్ బౌండరీలతో విరుచుకుపడి రాయల్స్‌కు షాకిచ్చాడు.

### సంక్షిప్త స్కోర్లు

రాజస్తాన్ : 20 ఓవర్లలో 196/3 (పరాగ్ 76, శాంసన్ 68 నాటౌట్, రషీద్ 1/18, ఉమేశ్ 1/47).

గుజరాత్ : 20 ఓవర్లలో 199/7 (గిల్ 72, సాయి 35, కుల్‌దీప్ 3/41 , చాహల్ 2/43)

## దేవర హక్కుల కోసం భారీ ఆఫర్



దేవర హక్కుల కోసం భారీ ఆఫర్ఎన్టీఆర్ నటిస్తున్న భారీ బడ్జెట్ సినిమా 'దేవర'. కొరటాల శివ దర్శకుడు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, సైఫ్ అలీ ఖాన్ కీ రోల్ చేస్తున్నారు. రెండు పార్టులుగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఫస్ట్ పార్ట్ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. అక్టోబర్ 10న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళంలో చిత్రాన్ని అత్యంత భారీగా విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాకు ఇప్పుడు బాలీవుడ్ నుంచి అద్భుతమైన సపోర్ట్ లభించింది. బాలీవుడ్ మేజర్ ప్లేయర్స్ ధర్మ ప్రొడక్షన్స్, ఏఏ ఫిల్మ్స్ కలిసి ఈ సినిమాను ఉత్తరాదిన డిస్ట్రిబ్యూట్ చేయనున్నారు. దేవర నార్త్ థియేట్రికల్ రైట్స్‌ని కరణ్ జోహార్, అనిల్ తండానీ సొంతం చేసుకున్నారు. అత్యంత భారీ మొత్తం చెల్లించి ఈ మాగమ్ ఆపస్‌ని దక్కించుకున్నారు. ఎన్టీఆర్‌కి ఉత్తరాదిన ఉన్న స్టార్‌డమ్‌కి, కరణ్ జోహార్, అనిల్ తండానీ పేర్లు యాడ్ కావడంతో నెక్స్ట్ లెవల్ బజ్ క్రియేటైంది. ఉత్తరాది మార్కెట్ నుంచి అనూహ్యమైన కలెక్షన్లు గ్యారంటీ అనే మాట గట్టిగా వినిపిస్తోంది. ఇండియన్ సినిమాలో మైల్‌స్టోన్ మార్క్ దేవర క్రియేట్ చేస్తుందనే నమ్మకం మరోసారి కనిపిస్తోంది. పాన్ ఇండియా లెవల్లో అద్భుతమైన క్రేజ్ తెచ్చుకున్న ఈ చిత్రాన్ని నందమూరి కల్యాణ్ రామ్ సమర్పిస్తున్నారు. ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె. ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు.

## సరికొత్త కుటుంబ కథా చిత్రం

సరికొత్త కుటుంబ కథా చిత్రంమహాదేవ గౌడ్ నూతనంగా నిర్మిస్తున్న సినిమా 'సఃకుటుంబానాం'. హెచ్ ఎన్ జి సినిమాస్ బ్యానర్‌లో మొదలైంది. ఉదరు శర్మ రచన, దర్శకత్వం చేయగా, రామ్ కిరణ్ హీరోగా ఈ సినిమాతో పరిచయం అవుతున్నారు, హీరోయిన్‌గా మేఘ ఆకాష్ చేస్తున్నారు. చిత్ర యూనిట్ ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. నిర్మాత మహాదేవ గౌడ్ మాట్లాడుతూ,'అచ్చమైన తెలుగింటి టైటిల్ అని అందరూ మెచ్చుకుంటున్నారు. రేషన్ కార్డు డిజైన్‌లా ఉన్న పోస్టరే కాదు సినిమా కూడా మంచి క్రియేటివిటీతో కూడిన కుటుంబ కథా చిత్రమిది. రాజేంద్ర ప్రసాద్, బ్రహ్మా నందం, సత్య, రాజశ్రీ నాయర్, శుభలేఖ సుధాకర్, భద్రం, తాగుబోతు రమేష్, నిత్యశ్రీ, రమేష్ భువనగిరి, శ్రీప్రియ తదితరులు నటిస్తున్నారు. ప్రముఖ మ్యుజిక్ డైరెక్టర్ మణిశర్మ ఈ చిత్రానికి అదిరిపోయే మ్యుజిక్ అందిస్తున్నారు' అని తెలిపారు.

## ఆ ప్లానింగ్ తోనే బ్యాటింగ్ చేశా నితీశ్ కుమార్



ఐపిఎల్ తోనే బ్యాటర్లు, బౌలర్స్ వెలుగులోకి వస్తున్నారు. ఇప్పటికే సూర్యకుమార్ యాదవ్, రింకు సింగ్, తిలక్ వర్మ బ్యాటర్లు బ్యాటింగ్ లో అదరగొట్టడంతో టీమిండియా జట్టులోకి వచ్చారు. సన్ రైజర్స్ ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి అల్ రౌండర్ ప్రదర్శన చేయడంతో పంజాబ్ కింగ్ పై ఎస్ఆర్ హెచ్ ఘన విజయం సాధించింది. 37 బంతుల్లో 64 పరుగులు చేయడంతో ఒక వికెట్ తీయడంతో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు దక్కింది. సన్ రైజర్స్ గత సంవత్సరం ఐపిఎల్ లో రూ.20 లక్షలకు అతడిని కొనుగోలు చేసింది. ఐపిఎల్ 2023 లో ఆర్ సిబి మ్యాచ్ లో ఆరంగ్రటం చేశాడు, బ్యాటింగ్ చేసే అవకాశాలు రాకపోవడంతో మూడు మ్యాచ్ లు ఆడి 14 పరుగులు మాత్రమే చేయగలిగాడు. 11 మందిలో ఇప్పుడు ప్లేయర్ గా ఉండడంతో ఆడే ఛాన్స్ వచ్చింది. పంజాబ్ కింగ్స్ తో జరిగిన మ్యాచ్ లో హాఫ్ సెంచరీతో చెలరేగి జట్టు విజయంలో కీలకంగా మారాడు. నితీశ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. తనపై తాను నమ్మకం ఉంచుకోవడంతో పాటు బాగా ఆడాలని లోలోపలే ప్రతీసారి మాట్లాడుకుంటున్నానని వివరణ ఇచ్చాడు. జట్టును గెలిపించడంతో సఫలమయ్యానని, పాస్ట్ బౌలింగ్ లో ఆచితూచి బ్యాటింగ్ చేసి స్పిన్ బౌలింగ్ లో ధాటిగా ఆడానని వివరణ ఇచ్చాడు. నెక్ట్స్ మ్యాచ్ లలో బ్యాటింగ్, బౌలింగ్ లో రాణిస్తానని ఆశాభావం వ్యక్తం శాడు.

## కిలో రూ.320కి చేరిన ధరలు

### మూడు వారాల్లోనే రూ.120అధికం.. 15శాతం తగ్గిన వినియోగం

కోళ్లపరిశ్రమరం గానికి వడదెబ్బ తగిలింది. గత వారం రోజులుగా పెరుగుతూ వచ్చిన ఉష్ణోగ్రతలతో కోళ్లు గిలగిల కొ ట్టుకుంటున్నాయి. ఎండల తీవ్రత నుంచి కోళ్లను కాపాడుకోవటం వాటి పెంపకం దారులకు తలకు మించిన భారంగా మారింది. ఉత్పత్తి తగ్గటం మ రో వైపు మార్కెట్‌లో సరఫరాలోటు చికెన్ ధరలపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కిలో కోడిమాంసం స్కిన్ రూ.200,రూ. స్కిన్‌లెస్ రూ.320కి పెరిగిపోయాయి. రంజాన్ మాసం కూడా కోడిమాంసం ధరల పెరుగుదలకు ఒక కారణంగా చెబుతున్నారు. మార్చి చివరి వారంలో కిలో కోడి మాంసం స్కిన్‌లెస్ 190రూపాయలుగా ఉండేది. కేవలం రెండు వారాల వ్యవధిలోనే ఏకంగా రూ.120 అధికంగా పెరిగిపోయింది. మార్కెట్‌కు వస్తున్న కోళ్లలో అత్యధికశాతం ఫంక్షన్లకు , హాలీం తయారీకే వినియో గం అవుతున్నాయి. సాధారణ ప్రజానీకం కోడి మాంసం ధరల పెరుగుదలను చూసి పెదవి విరుస్తున్నారు. మాంసం కోసం చికెన్‌షాపుల వరకూ వచ్చిన వారిలో పెరిగిన ధరలు చూసి చికెన్ కొనకుండానే 15శాతం మంది వెనుదిరిగిపోతున్నట్టు అమీర్‌పేటలోని చికెన్ సెంటర్ వ్యాపారి ఒకరు పేర్కొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066